VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd. No. H/VJ 47

విశాలాంధ్ర

704864

సంపుటి 26 సంచిక 232 | విజయవాడ 17—12—76 శుక్రవారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్లుద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9–20	9–80
మూడు నెలలు	27–60	29–40
ఆరు నెలలు	55–20	58–80
సంవత్సరం	110–40	117–60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

బంగారు ఆభరణాల పట్టివేత

నార్కోయిర్ డిసెంబరు 16

బంగారపు ఆభరణాలు తయారుచేసే వ్యక్తినుండి రు. 10 లేల విలువగల 226 గ్రాముల బంగారు ఆభరణాలను ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు.

తగిన రైసెన్సు లేకుండా అమ్ముతున్న సమయంలో ఈ ఆభరణాలను పట్టివేసినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

కమ్యూనిస్టు వ్యతిరేకోన్మాదాన్ని రెచ్చగొట్టే పథకంలో పావులైన కొందరు కాంగ్రెస్ ఎం.పిలు

కాలం చెల్లిన ఈ ఆయుధం కాంగ్రెస్ ఆంతరంగిక సమస్యల్ని పరిష్కరించబోదని శ్రీ చండ్ర రాజేశ్వరరావు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 15 (పి.యస్.ఎస్)

కొందరు కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు కమ్యూనిస్టు వ్యతిరేకోన్మాదాన్ని రెచ్చగొడుతూ విడుదలచేస్తున్న ప్రకటనల పరంపర మన దేశంలోనూ, బయటాగల అభివృద్ధి నిరోధకులను సంతోషపరుస్తాయి తప్ప దేశానికి క్షేమం కాదని, పైగా అది కాంగ్రెస్ ఆంతరంగికసమస్యల్ని పరిష్కరించబోదని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడొక ప్రకటనలో స్పష్టీకరించారు.

ప్రకటన పూర్తిపాఠం ఇలా వుంది.

కాంగ్రెస్ ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నందుకు నేను విచారించినట్లూ, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్‌ల 25 అంశాల కార్యక్రమాన్ని బలపరుస్తున్నట్లూ అందుకు తాము సంతృప్తి చెందినట్లూ కొందరు కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు చేసిన ప్రకటన చూసి విస్తుపోయానని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీచండ్ర రాజేశ్వరరావు నేడిక్కడ అన్నారు.

విడ్డూరమైన విషయ మేమంటే 5 అంశాల పథకం అది అమలాంతంగా రెండురోజుల్లో 25 అంశాల కార్యక్రమంగా మారిపోయింది. ఇలాంటి హాస్యాస్పదమైన ప్రకటనవాళ్ళెవరో నాకు అర్థం కావడంలేదు. బహుశా "నమాచారీ" వక్రీకరించిన వార్త చూసికావచ్చు.

ధరల పెరుగుదలను అరికట్టేందుకు నా విధివూర్వక ప్రకటనలో చేసిన బహు ప్రతిపాదనలూ సమాచార్ ఉద్దేశపూర్వకంగా తొలగించింది. నేను బహుళాంశాల పథకాన్ని బలపరుస్తున్నట్టు అస్పష్టంగా చెప్పింది. యూత్ కాంగ్రెస్ బహు అంశాల కార్యక్రమానికి నా తోడ్పాటు ఉన్నన్న అభిప్రాయం కలిగిందడమే సమాచార్ ఉద్దేశం. కాన్సి పత్రికలయితే సమాచార్ ఇచ్చిన వార్తనైనా యథాతథంగా ఇవ్వలేదు. మధ్యలో సొంత కవిత్వం రాశాయి.

నా ప్రకటనలో 20 అంశాల కార్యక్రమానికి మా తోడ్పాటునుప్రస్తావించాను. అంతకు మించి ఏమీలేదు

పశ్చిమ బెంగాల్, ఒరిస్సా ఘటనలను ప్రస్తావించినవుడు చర్చలోకి దిగేందుకు నిరాకరించాను. ముఖ్యంగా ఢిల్లీలో చర్చలు సాగుతున్నందున అలా చేశాను. ఇవి "దాదాపు వెనుకకు తీసుకున్నట్లే" నని సమాచార్ భాష్యం చెప్పింది. రాష్ట్రాంగ నిర్ణాయక సభ ప్రచారపుల గురించి అంతకు ముందు నేను చెప్పిన ఏ విషయాన్ని ఉప సంహరించు కోవడం లేదని స్పష్టం చేయదలచుకున్నాను.

"జోక్యం" వ్యవహారం

ఇక కాంగ్రెస్ ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం సంగతి-కాంగ్రెస్ ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకునేటంత శక్తి మాకుత్తిగా లేదని గతంలో అనేకసార్లు చెప్పాను. మమ కిష్టం వచ్చిన వారిని అధికారంలోపెట్టుకునే వ్యవహారమంతా కాంగ్రెస్ నాయకత్వం, కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీల దేనని కూడా చెప్పాం. కానీ అధికార పార్టీలోగాని - ఆ మాట కొస్తే ఏ పార్టీలో నైనా వచ్చిన కొన్ని సంక్షోభాలు ప్రజా జీవనాన్ని కలుషితం చేసేంతగా పరిపాలన ప్రస్తుతంనకు దారితీస్తే అది ఆ పార్టీఅంతరంగిక వ్యవహారం కాకుండాపోతుంది.

ఆ విషయంపై అభిప్రాయం చెప్పడానికి - దాధ్యతాయుతమైన పార్టీల మాట అటుంచి - ప్రతి పౌరుడికీ హక్కుంది. ప్రజాస్వామ్యంలో అది సాధారణమైనది. తరచు హర్షణీయమైనది.

కాంగ్రెస్‌లో పనిచేయ్యబందులు మేం తెచ్చిపెట్టినవి కావని, అధికార పార్టీలో ఉన్న యిబ్బందులు సృష్టికర్తలపనవీ యీరాటికి అందరికీ తెలుసిందే.

బహిర్గత — పోరాటం

కాంగ్రెసుతో సంఘర్షణ లేదన్న నా ప్రకటన గురించి - కాంగ్రెసుపార్టీ అనుసరించే కొన్ని విధానాలకు మా వ్యతిరేకత అంటే కాంగ్రెసులో సంఘర్షణ అవుతుందో కాదో పత్రికలవారు అడగినప్పుడు అనేకసార్లు చెప్పాను. సామ్రాజ్యవాద వ్యతిరేక, ఫాసిస్టు వ్యతిరేకత,జాత్యహంకార వ్యతిరేకత, శాంతిరక్షణ, సోషలిస్టు, వర్తమాన దేశాలలో మైత్రి,ఆర్థిక స్వావలంబన, అభివృద్ధి నిరోధకులపై పోరాట విధానాల విషయంలో ప్రభుత్వాన్ని బలపరుస్తాం. కానీ కార్మికులకు బోనస్, రైతులకు గిట్టుబాటు ధర, అత్యవసర సరుకులను ప్రజలకు న్యాయమయిన ధరలకు అందించడం తదితర విషయాలలో శ్రామిక ప్రజలహక్కులనూ, ప్రయోజనాలనూ దెబ్బతీసేటపుడు ప్రభుత్వాన్ని బహిరంగంగా విమర్శిస్తాం,వ్యతిరేకిస్తాం. ఇది జగమెరిగిన విషయమే

మా పార్టీ విధానాలు కొట్టొచ్చినట్టు కనిపించేంత స్పష్టమైనవి. అందరూచూడొచ్చు. మరి నా ప్రకటనలో వాళ్ళకి కనిపించిన కొత్త విశేషం ఏమిటి?

కమ్యూనిస్టు వ్యతిరేకోన్మాదం

ఈ విధాన మంతటినీ సమగ్రంగా పరిశీలిస్తే కమ్యూనిస్టు వ్యతిరేకోన్మాదాన్ని రెచ్చగొట్టడానికి ఇంతా ఉద్దేశపూర్వకంగా చేసిన ఎత్తుకం అని నేను అనుకోవాల్సి వస్తోంది. ఇలాంటి ప్రచారం మన దేశానికు సమస్యలు,ఆంతరంగిక, విదేశీ విధానాలే అనుదం కలిగిస్తుంది. కొందరు కాంగ్రెస్ ఎం.పి.లు తమ పక్షంలో పావుల యార్థ నని చెప్పడానికి విచారిస్తున్నాను. కాంగ్రెసు ఆంతరంగిక సమస్యలను కమ్యూనిస్టు వ్యతిరేకోన్మాదం పరిష్కరించబోదని వారికితెలియచేయదలచుకున్నాను, ఈ కమ్యూనిస్టు వ్యతిరేకోన్మాదం వారినీ, దేశాన్ని ఎక్కడికి తీసుకుపోతుందో తీవ్రంగా ఆలోచించగలరని ఆశిస్తాను. చరిత్ర నిండా దీనికి స్పష్టమైన ఉదాహరణలు కోకొల్లలు. వాటన్నింటినీ పునరుద్ఘాటించ నవసరంలేదు. కమ్యూనిస్టు వ్యతిరేకం అనేది చిరకాలంగా బట్టబయలు చేయబడ్డ సామ్రాజ్యవాద అభివృద్ధి నిరోధక ఆయుధం.

ముగించేముందు ఒక విషయం చెప్పదలచుకున్నాను. విధాన్ని, నిష్పాక్షికతమారణంగా పెట్టివహుదార్ తదితరప్రచార సాధనలను దారుణంగా దుర్వినియోగంచేస్తున్నారు. మనదేశ ప్రజాతంత్ర సాంప్రదాయాలకే ముప్పు తెస్తున్నారు. ఈ తీవ్రమైన సమస్యను ఆయాఅధికార్లలోనూ, పార్లమెంటులో బహిరంగ వేదికలపైనా మా పార్టీ చేపడుతుంది."

శ్రీమతి నందినీ శతపథి రాజీనామా

భువనేశ్వర్, డిసెంబరు 16

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ శతపథి నేడు రాజీనామా చేశారు. ఆమె తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ శ్రీ శివ నారాయణ శంకర్‌కు అందచేశారు.

ఇక్కడికి 100 కిలో మీటర్ల దూరంలో గల తన స్వంత నియోజక వర్గమైన దెంకనాల్ నుండి రాజధానికి తిరిగివచ్చిన వెంటనే ఆమె రాజ్‌భవనానికు వెళ్ళి రాజీనామా అందచేశారు. దెంకనాల్‌లో ఆమె ఒక బహిరంగ సభలో ప్రసంగించారు.

గవర్నర్‌కు రాసిన రాజీనామా లేఖనుఆమె బయట నిరీక్షిస్తున్న విలేకరులకు చదివి వినిపించారు.

"నా భవిష్యత్ కార్యాచరణలో ప్రధాన మంత్రి, పార్టీ నాయకత్వం, పార్టీలో నా సహచరుల అభిప్రాయాలమేర్గదర్శకంగా తీసుకుంటాను."

ప్రభుత్వంలో సమన్వయం ఉండాలి. అలా ఉంటే కడుపు వాతపడ్డ ఒరిస్సా ప్రజలకు సాయం అందించవచ్చు. వారిప్రయోజనాలు ముందు చూడాలి.

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే సంస్కృతి

సాలార్ జంగ్ మ్యూజియం రజతోత్సవాలలో హసన్ వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 16

మనోనివాసం శాస్త్రీయ ఆలోచనా ధోరణిని పెంపొందించే రీతిలో జాతి సంస్కృతి రూపొందాలని కేంద్ర విద్యాశాఖామంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ నేడిక్కడ వుద్ఘాటించారు.

గత సంస్కృతి పద్ధతులు పూర్తి అనుకరణయోగ్యం కాదు, బహు అందులో విమర్శించదగని మంచిని మనం ఆదరించాల్సి వుంటుందని కేంద్రమంత్రి నేటి సాయంత్రం సాలార్‌జంగ్ మ్యూజియం రజతోత్సవాలకు ప్రారంభోత్సవంచేస్తూ వెల్లడించారు

ఏ విధ సంస్కృతులు ప్రతిబింబించినా భారతీయ సంస్కృతి. విభిన్న రీతుల్లో గర్వించదగిన ఈ సంస్కృతి ప్రపంచ ప్రజలందరి సొత్తు.

సంస్కృతి మానవ పురోభివృద్ధికిదోహదపడే మార్గంలో దోపిడీని, వ్యక్తిత్వాలను రూపుమాపే శాస్త్రీయ అవగాహనల దిశలో ఎయనింపజేయాలని ప్రొఫెసరు హసన్ తెలియచేశారు.

సాంప్రదాయాల పేరుతో కొసాగే మూఢత్వాలు, దోపిడీ, తారతమ్యాలుఉద్భవ లేకపోతే చరిత్ర 5 వేల సంవత్సరాల వెనక్కుపోయే ప్రమాదముబటుందనిహెచ్చరించారు.

రజతోత్సవాలకు రాష్ట్ర గవర్నరు శ్రీ అర్. డి. భండారీ అధ్యక్షత వహించారు.

మ్యూజియం ఏర్పాటుకు కారకులు, సాలార్‌జంగ్ అపురూప కళాత్మక దృష్టికి కేంద్రమంత్రి నివాళులర్పించారు.

మ్యూజియంలను, న్యాయశిలను,చైత్రశిలను జాతీయంవగా గుర్తించి, రాజ్యాంగపరమైన హక్కులుకల్పించిన వందేళ్ళ క్రితం దూరదృష్టికి ఆయన జోహార్లర్పించారు.

సాలార్‌జంగ్ సోదరుని దుకూరుడు నవాబ్ అబ్బాస్ యార్ జంగ్ అంతకు ముందు సభికులకు స్వాగతం పలికారు.

గవర్నరు శ్రీ భండారీ అధ్యక్షోపన్యాసంలో, సాలార్‌జంగ్ మ్యూజియం మానవ వికాసానికి, మేధో సంపత్తికి ఎంతగానో దోహదపడుతుందన్నారు.

ఈ మ్యూజియం నిరక్షరాస్యుని నుండి మేధో సంపత్తి కలిగిన శాస్త్రజ్ఞుని వరకు అతి ముఖ్యమైన సాంస్కృతిక సందేశాన్ని అందజేస్తుందని చెప్పారు.

రాష్ట్ర విద్యా శాఖామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు ఈ సందర్భంగా ప్రసంగించిన సావనీరును ఆవిష్కరించారు.

మంత్రి నూరుల్‌హసన్ తంతి తపాలా శాఖ ముద్రించిన ప్రత్యేక తపాలా బిళ్ళను విడుదల చేశారు.

మ్యూజియం డైరెక్టరు డాక్టర్ ఎం. ఎల్. నిగమ్ వందన సమర్పణంతో సభ ముగిసింది.

అమాయక ప్రజలను మోసం చేస్తున్న చిట్‌ఫండ్ కంపెనీలు

పోలీస్ డిప్యూటీ కమిషనర్ ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 16

చిట్‌ఫండ్ కంపెనీలు పొదుపు కంపెనీల ప్రచారానికి మోసపోవద్దని నగర డిప్యూటీ పోలీస్ కమిషనర్ శ్రీ అర్. డి. భూపాల్ (క్రైమ్ II) నేడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కంపెనీలు అమాయక ప్రజలను మోసగించటానికి పంపించిన ప్రతి రెండు రోజులకు ఒక రిపోర్టు అందుతున్నదని ఆయన తెలిపారు.

ఇటువంటి మోసపు కేసులపై దర్యాప్తు జరిపేందుకు తగినంత మంది పోలీసులు లేరని అన్నారు.

ఈ కంపెనీల మోసాలు అనేక విధాలుగా జరుగుతున్నాయి. ఈ కంపెనీలు నియమించిన కమిషన్ ఏజెంట్లు, ఇతరులు ప్రతి ఇంటికి వెళ్ళి పాస్ బుక్కులు ఇచ్చి వందా అడుపు వసూలు చేస్తారు. ఈ కంపెనీలలో అధిక సంఖ్యలో చందాదారులుగా చేర్పించేందుకు ఎక్కడ ఒక్కో ప్రాంతంలో ఒక్కొక్కరికి కొన్ని స్టైయిలిష్ టీజు వస్త్రములు, ఇతర అందమైన వస్త్రములను ఇస్తారు. అందనగరాలలో ఇటువంటి అనేక కంపెనీలు ప్రజలను దగా చేస్తున్నాయి.

అందువల్ల ఈ కంపెనీల ప్రచారాన్ని నమ్మి చందాలు చెల్లించవద్దని ఆయన ప్రజలను కోరారు.

శ్రీ అంతూలే ఒరిస్సా పయనం

న్యూఢిల్లీ, డిసెంబరు 16

ఒరిస్సాలో పర్యటించి అక్కడ రాజకీయ పరిస్థితిని పరిశీలించటానికి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి.కె. బారువా ఎ.ఐ.సి.సి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. అంతూలేను నియమించారు.

ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యాలయంలో ఒరిస్సా వ్యవహారాలను చూస్తున్న శ్రీ అంతూలే విమానంద్వారా ఇక్కడ నుండి భువనేశ్వర్‌కు బయలుదేరి వెళ్ళారు.

అక్కడి విమానంలో కేంద్ర రక్షణ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జి. వి. పట్నాయక్, పెట్రోలియం, రసాయనాల శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ వి.వి. మాదేలుకూడా బయలుదేరి వెళ్ళారు.

సంజయ్ గాంధీతో పట్నాయక్ చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 16

రక్షణశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జి. వి. పట్నాయక్ నేడు శ్రీమతి గాంధీని కలుసుకొని ఒరిస్సా రాజకీయ పరిస్థితులను చర్చించారు.

హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఓం మెహతాను కూడా ఆయన కలుసుకున్నారు.

ఒరిస్సా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రామచంద్రరావ్ శ్రీ సంజయ్‌గాంధీని కలుసుకొని ఒరిస్సా రాజకీయ పరిస్థితులను చర్చించారు.

సమస్యగా తయారైన ఆహారధాన్యాల నిల్వల స్థాయి

కేంద్రంలో మూల్గుతున్న రాష్ట్ర ప్రభుత్వ కోటాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 16

ఈ సంవత్సరం మొదటి పదినెలల్లో రాష్ట్రాలకు కేంద్రం కేటాయించిన గోధుమ కోటాలో 22 లక్షల టన్నులను రాష్ట్రాలు తీసుకోనందువల్ల ఆహార ధాన్యాల నిల్వల సమస్య తీవ్రమైంది.

ప్రభుత్వ సంచిత నిమిత్తం 1976 జనవరి - అక్టోబరు నెలల్లో రాష్ట్రాలకు కేంద్రం 59.48 లక్షలటన్నుల గోధుమ కేటాయించింది. కాని ఈకాలంలో 37.07 లక్షలటన్నుల గోధుమమాత్రమే రాష్ట్రాలు తరలించుకున్నాయి. ఇదే కాలానికి కేటాయించిన బియ్యం 3.21 లక్షల టన్నులలో 1.65 లక్షల టన్నుల బియ్యం మాత్రమే తీసుకెళ్ళాయి.

కేటాయించిన గోధుమ కోటాలో కొన్ని రాష్ట్రాలు 50 శాతంకన్నాతక్కువ తీసుకెళ్ళాయి. ఉదాహరణకు బీహార్‌కు 2,58,00 టన్నులు కేటాయింపుగా 98,900 టన్నులుమాత్రమే తీసుకెళ్ళింది అంధ్ర 1,37 0 0 టన్నుల్లో 1,30,100 టన్నులు తీసుకెళ్ళింపజేశామంటోంది. పశ్చిమబెంగాల్ 13,83,000 టన్నులలో 3,54,100 టన్నులు తీసుకెళ్ళింది.

కేటాయించిన కోటాలు తీసుకెళ్ళనందువల్ల నిల్వ సమస్యే కాకుండా భారత ఆహార కార్పొరేషన్‌కు డబ్బు సమస్య కూడా ఎదురౌతున్నది,

ప్రస్తుతం రాష్ట్రాలు, కేంద్రంపద్ద 170 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు నిల్వ వున్నాయి. ప్రస్తుత విధానాల పరిధిలో ఆహార ధాన్యాల నిల్వల విడుదలకు చాలా తక్కువ అవకాశాలున్నాయి.

కోకొల్లలుగా పున్న ఆహార ధాన్యాల నిల్వల సమస్యవల్ల ఆహార రంగంలో నిర్వచిన పరిస్థితులు దేశంలో విద్యోల్బణం వత్తిడి ఆర్థిక మంత్రిత్వశాఖకు ఆందోళనకరంగా తయారౌతున్నా గత అక్టోబరు 15 నాటికి ఆహార కార్పొరేషన్ వద్ద రు. 2404 కోట్ల విలువచేసే 150 లక్షల టన్నుల ఆహారధాన్యాలున్నాయి.

ఇంత పెద్ద ధ్యాన్యపు రుణం, విదేశీ మారక నిల్వల పెరుగుదలవల్ల నోట్ల చలామణి విపరీతంగా పున్నందున కొన్ని లక్షల టన్నుల ఆహార ధాన్యాలను సత్వర ప్రాతిపదికపై విడుదలచేయాలని ఆందోళన మంత్రిత్వ శాఖలు వర్గాల్లో ఆర్థిక మంత్రిత్వశాఖ సూచించింది.

(సి. ఎస్. ఎస్.)

కేంద్ర మంత్రిమండలిలో హితేంద్రదేశాయ్‌కి స్థానం?

న్యూఢిల్లీ, డిసెంబరు 16

గుజరాత్‌లో ప్రాతినిధ్యవహించుతున్న పార్టీలు ప్రతిపాదనను కేంద్రం తిరిగి పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది. రాష్ట్రంలో ఏర్పాటు చేయబడే కాంగ్రెసు మంత్రివర్గానికి శ్రీ హితేంద్ర దేశాయ్ నాయకత్వం వహించబోరని,ఆయన కేంద్ర మంత్రివర్గంలో చేరకూడదని భావించబడుతున్నది.

వచ్చే మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణలో శ్రీ హితేంద్ర దేశాయ్‌కి స్థానం కల్పించబడుతుందని భావించబడుతోంది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో కూడా ఆలస్యం జరిగితే అంతకు ముందుగానే శ్రీ దేశాయ్‌ని కేంద్ర మంత్రివర్గంలో చేర్చుకోవటం జరుగుతుందని భావించ బడుతున్నది.

శ్రీ హితేంద్ర దేశాయ్ యిటీవల శ్రీమతి గాంధీని కలుసుకున్నపుడు గుజరాత్‌లో ప్రజా ప్రభుత్వాన్ని పునరుద్ధరించటాన్ని పరిశీలించటం జరిగింది. రాష్ట్ర లెజిస్లేచర్‌లో కాంగ్రెసుబలగల మద్దతు దృష్ట్యా, కాంగ్రెసు మంత్రివర్గం సుస్థిరంగా వుండగలదని ఈ చర్చలలో భావించబడింది.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో ఎక్కువ మంది కోడ్పాటుగల వ్యక్తిని నాయకత్వపదవికి ఎన్నికచేయటమే ప్రధాన సమస్యగా మిగిలి వుంది.

ఇంతవరకు ముఖ్యమంత్రి పదవి శ్రీ హితేంద్ర దేశాయ్, శ్రీ మాధవ సింగ్ సోలంకి లకు మాత్రమే పరిమితమై వుంది. ఈ యిద్దరికీ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో గణనీయ స్థానాలలోనే మద్దతు వున్నందున ప్రస్తుతం ప్రతిష్టంభన ఏర్పడింది. శ్రీ హితేంద్ర దేశాయ్ కేంద్ర మంత్రివర్గంలో చేరనున్నందున పరిస్థితి కొంత మెరుగు పడింది.

ముఖ్యమంత్రి పదవిని చేపట్టే వ్యక్తి పార్టీలోని అన్ని వర్గాల మద్దతును కలిగి వుండటమే, నాయకుని ఎన్నికకు చేపడుతు అనుసరించే విధానంగా వుండాలని కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం భావిస్తున్నది. ఇందుకుగానూ తుది నిర్ణయం తీసుకునే ముందుగా విస్తృత అన్వేషణ ప్రస్తుతం సాగించబడుతుంది. ముఖ్యమంత్రి పదవికి మూడవ పేరును పరిశీలించే అవకాశంకూడా లేకపోలేదు.

ఈ సందర్భంగా శ్రీ మొరార్జీ దేశాయ్ పేరు వినవస్తూంది. అంబలో నాయకత్వ పదవికి శ్రీ మొరార్జీదేశాయ్‌ని ఎన్నికచేస్తే అనేక యిబ్బందులు ఉత్పన్నమవుతాయనే ఆలోచనకూడావుంది. రాష్ట్ర లెజిస్లేచర్ సభ్యునిగా ఆయన ఎన్నిక కావలసివుండటం ఒక ప్రధానమైన ఇబ్బంది. ఆయన గత ఎన్నికలలో ఓడిపోయిన అభ్యర్థి. (యు.పి.ఎ.)

ప్రభుత్వ వ్యాపార ప్రకటన రేట్ల పునర్ వ్యవస్థీకరణ

మంత్రి శుక్లా వివరణ

పూనా, డిసెంబరు 16

ముఖ్యంగా చిన్న వార్తా పత్రికలకు, పర్యటరహా వార్తా పత్రికలకు సహాయపడే ఉద్దేశ్యంతో వ్యాపార ప్రకటన రేట్లను పునర్ వ్యవస్థీకరిస్తున్నామని రేడియో సమాచార శాఖమంత్రి శ్రీ వి.సి. శుక్లా నేడిక్కడ వెల్లడించారు.

వార్తాపత్రికల సంపాదకులతో, విలేకరులతో ముచ్చటిస్తూ ఆయన పై విషయం తెలిపారు.

ప్రభుత్వ వ్యాపార ప్రకటనలకు సంబంధించి ఇంతవరకు ప్రాధాన్యత పొందుతూ వచ్చిన ఇంగ్లీషు వార్తా పత్రికలకు ఇక మీదట ఆ ప్రాధాన్యత వుండదని వాటిస్థానే భాషా పత్రికలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు.

ముఖ్యంగా చిన్న వార్తా పత్రికలకు 10 వేలు, మధ్యతరహా పత్రికలకు 50 వేలు పెద్ద వార్తా పత్రికలకు లక్ష సర్క్యులేషన్ ప్రాతిపదికపై వాణిజ్య ప్రకటన రేట్లు నిర్ణయించబడతాయి.

లక్షకు మించిన సర్క్యులేషన్‌గల పత్రికలను ప్రత్యేకవర్గంగా పరిగణిస్తాడు.

అయితే వాణిజ్య ప్రకటన రేట్లు, ప్రకటనల పరిమాణం నిర్ణయించడానికి ఒక్క సర్క్యులేషన్‌ను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం జరగదని, పత్రికల సామాజిక విధానం, అవి ప్రదర్శించే సాంఘిక చైతన్యస్థాయి, పత్రికా రచనస్థాయి,పత్రికా నైతిక విధుల పాటింపు, పగయిరా అంశాలను కూడా దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది.

సెక్యులరిజం, సోషలిజం, ప్రజాస్వామ్యం వగైరా జాతీయ లక్ష్యాల సాధనకు చైతన్యవంతంగా కృషి చేసే పత్రికలకు ప్రాముఖ్యం ఇవ్వబడుతుంది. అయితే కొత్త రేట్ల విధానం ఏ పత్రికలనూ వత్తిళ్ళకు గురి చేయడానికి వుద్దేశించి బడింది కాదని ఆయన అన్నాడు. నవ్యమైన, నిర్మాణాత్మకమైన పత్రికా రచనను ప్రోత్సహించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నాడు.

గుత్త పెట్టుబడిదార్ల పట్టునుంచి పత్రికలను వేరు చేసే విషయాన్ని ప్రస్తావిస్తూ ఆ లక్ష్యాన్ని సాధించడానికి వివిధ ప్రత్యామ్నాయాలను, పద్ధతులను పరిశీలిస్తున్నామన్నాడు.

వార్తా పత్రికల యాజమాన్య విశేంద్రీకరణ లక్ష్యాన్ని సాధించడం కష్టమని, అందుకు సుసిద్ధమైన పరిశీలన అవసరమని పత్రికలకు యాజమాన్యాన్ని కాకపోయినా, కనీసం సంపాదకీయ విధానాన్నైనా గుత్త సంస్థల పట్టునుంచి తప్పించడానికి ప్రయత్నించడం అవసరమని శ్రీ శుక్లా అన్నారు.

సూపర్‌బజార్ డిపోలలో యీ నెల రికార్డుస్థాయి బియ్యం అమ్మకం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, డిసెంబరు 16

పట్టణంలో గత 15 రోజులుగా చౌక డిపోలద్వారా ప్రభుత్వం సరఫరాచేసే బియ్యానికి విపరీతమైన గిరాకీ ఏర్పడింది.

చౌక డిపోలవద్ద అక్కడక్కడ కిలో 162 పైసలకు, మసూరి కిలో 178 పైసలకు అమ్ముతున్నారు. మార్కెట్‌లో అక్కడక్కడ కిలో రెండు రూపాయలకు తక్కువగా లభించటంలేదు. మసూరి కిలో 2.00 పైసల నుండి 2.30 పైసలవరకూ వుంది.

సూపర్‌బజార్ చౌకడిపోలలో గత 8 మాసాలలో ఏ నెలలో కూడా నాలుగువేల కిలోలకు మించి అమ్ముడు కాలేదు. పట్టణంలో సూపర్‌బజార్ ఆధ్వర్యాన 79 డిపోలున్నాయి. డిసెంబరు నెలలో యింతవరకూ 25 వేలకిలోలబియ్యం అమ్ముడయింది. ఇది యీ సంవత్సరం రికార్డు.

డిపోలలో అన్ని తరగతుల కార్డులపై 25 కిలోల బియ్యం యివ్వవలసి వుంది.

రు. 1 లక్ష విలువైన బియ్యం అమ్మకం

సూపర్ బజార్ డిపోలలో యిటీవల ఒకరోజు రు.ఒకలక్ష విలువైన బియ్యం అమ్ముడయింది. ఇది రికార్డుగా భావించబడుతున్నది.

ప్రతినెలా సూపర్ బజార్ డిపోలకు 40 వేల కిలోల కోటా వుండగా యీనెల కోటాను 80 వేలకు పెంచారు.వైస్రేట్ వ్యవస్థిత అధ్వర్యానగల చౌక డిపోలలో బియ్యం సంపిణీ యింకా కార్డులపై పెద్దగా ప్రారంభం కాలేదు.

మార్కెట్‌లో హోల్ సేల్‌గా రైసు మిల్లులవద్ద నేడు అక్కడక్కడ వంద కిలోలు రు. 185–195 మధ్య వుంది. మసూరి రు. 210–215 మధ్య వుంది.

మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ నేడు విడుదలచేసిన లోడు ధరల ప్రకారం బియ్యం వంద కిలోలు అక్కడక్కడ రు. 190, మసూరి రు, 210 వుంది. ధాన్యం ధర వంద కిలోలు అక్కడక్కడ రు. 110, మసూరి రు. 120 వుంది.

రాష్ట్రపతి ఢిల్లీ పయనం

డెహ్రాడూన్, డిసెంబర్ 16

ఇక్కడి మూడురోజులపాటు జరిపిన పర్యటన అనంతరం రాష్ట్రపతి శ్రీ వక్కలగడ్డ అలీ అహమ్మద్ నేడు ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.

కొత్తబాట

(రాజకీయ వార పత్రిక)

డిసెంబరు 17 వ తేదీ సంచిక విశేషాలు

1 దేశవ్యాపితంగా ధరల వ్యతిరేక ఉద్యమం, కమ్యూనిస్టుపార్టీ ఇతర ప్రజాసంఘాల సంయుక్త ప్రకటన.
2 ప్రతిపక్షాల కొత్త ఎత్తుగడలకు జవాబు ఐక్యప్రజా కార్యాచరణే (సంపాదకీయం).
3 ఆత్మహత్యా సదృశమైన బీహారు కాంగ్రెస్ వర్గాల విధానాలు - కమ్యూనిస్టుపార్టీ హెచ్చరిక.
4. యువజన కాంగ్రెసు మునుగులో జె. పి. అనుయాయుల విజృంభణ- బీహారులో.
5. పశ్చిమ బెంగాల్ రాజకీయ పరిణామాల వెనుక గుత్త కంపెనీల హస్తం
6. సృష్టించబడిన ఒరిస్సా కాంగ్రెస్ మంత్రివర్గ సంక్షోభం.
7 కమ్యూనిస్టు నాయకుల జీవితగాథలు - అమరజీవి కామ్రేడ్ పోలే పెద్ది నరసింహమూర్తి.
8 రాజధాని లేఖ. విజ్ఞానవీధులు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశేషాలు

చందా వివరాలు

విడి ప్రతి :	6 మాసముల చందా :	సంవత్సర చందా :
రు. 0–50	రు. 12–50	రు. 25–00

వివరాలకు మేనేజరు కొత్తబాటు చంద్రంబిల్డింగ్, విజయవాడ-4.

"క్రిష్టమస్" మరియు "సంక్రాంతి" పండుగల సందర్భంగా

ఆప్ కో ఫ్యాబ్రిక్స్

చేనేత వస్త్రముల అమ్మకములపై

15% డిస్కౌంటు

ది. 17-12-76 నుండి ది. 15-1-77 వరకు

APCHWCSL

నాణ్యతకు, నవ్యమైన డిజైన్లకు ఆప్ కో ఫ్యాబ్రిక్స్, చేనేత వస్త్రాలు ప్రఖ్యాతి గాంచినవి!

అన్ని రకముల చేనేత వస్త్రములు ఆంధ్రప్రదేశ్ అంతటా, యితర రాష్ట్రములోగల పెద్ద పట్టణాలలోనుగల మా అన్ని ఆప్ కో ఫ్యాబ్రిక్స్ చేనేత వస్త్ర విక్రయ శాలలలో లభించును.

ఆప్ కో ఫ్యాబ్రిక్స్ చేనేత వస్త్రాలను కొని 15 శాతము లాభము పొందండి!!

ఎస్. భండార్కర్, ఐ.ఏ.ఎస్., స్పెషల్ ఆఫీసర్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ హెండ్‌లూమ్‌వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ లి., హైదరాబాద్ 29.

విశాలాంధ్ర

1976 డిసెంబరు 17 శుక్రవారం

ఆర్థిక మంత్రి చర్చలు

ప్రతి ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నదనగానే గత బడ్జెట్‌లో రూపొందించిన అంచనాల వెలుగులో ఆ ఏడాది ఆర్థిక పరిస్థితులు, పరిణామాలపై సమీక్ష జరిపి ఆ మరుసటి ఏడాది బడ్జెట్‌లో అనుసరించదగు వ్యూహారచనకు పూనుకోడం మామూలుగా వస్తున్న ఆచారమే. ఇందుకు తోడ్పడేందుకుగాను ఆర్థిక మంత్రిత్వ శాఖ అత్యున్నత స్థాయిలో జరిగే విధానపరమైన పరిశీలనతో బాటు వివిధ వర్గాల వైఖరులను తెలుసుకొనేందుకు ప్రయత్నం చేయడంకూడా ఆనవాయితీయే. కాగా ఈ సారి యిందుకై ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం గత వారం రోజుల్లో కార్మిక సంఘాల, యజమానుల ప్రతినిధుల తోనూ, ఆర్థిక శాస్త్రవేత్తలతోనూ జరిపిన చర్చలకు యిలాంటి వాటి కింతకు ముందెన్నడూ లేనంత ప్రచారం లభించడమే కొత్తగా చెప్పుకోదగ్గ విశేషం.

ఈ చర్చలకు కొన్ని రోజులు ముందుగా బెంగుళూరులో జరిగిన తన మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ సలహా సంప్రదింపుల సంఘ సమావేశంలో శ్రీ సుబ్రహ్మణ్యం తాజాగా దేశ ఆర్థిక స్థితిగతులపై చేసిన సమీక్ష ప్రాతిపదికగానే యిది జరిగాయి. ఆహార రంగంలో అధికోత్పత్తి, 170 లక్షల టన్నుల మిగులు నిల్వలు, అలాగే విదేశీ మారకపు నిల్వల పెరుగుదల మొదలైన సానుకూలాంశాలను మోతాదుకు మించి నొక్కి చెప్పడం ద్వారా మన ఆర్థిక వ్యవస్థలో అంతా సజావుగా సుందరమే, సరిదిద్దుకోవలసిన లోపాలేవీ లేవన్నట్లు చిత్రించే ప్రయత్నం జరిగింది. పై రెండు అంశాలు నిస్సందేహంగా మన ఆర్థిక వ్యవస్థ పురోభివృద్ధికి దోహదంచేసేసానుకూలాంశాలే అయినా, మొత్తం పరిస్థితుల పూర్వరంగం, ప్రభావంనుండి వేరుచేసి చూడటం వల్ల అసలు సమస్య సవగాహన చేసుకోవడం సాధ్యం కాదు.

ఆహార రంగం విషయమే తీసుకొంటే 11.8 కోట్ల టన్నులు రికార్డు దిగుబడి సాధించి 170 లక్షల టన్నుల మిగులు నిల్వలు ప్రభుత్వ గోదాముల్లో మూలుగుతున్నట్లు చెప్పబడే ఈ ఏడాదే గత మార్చి నుండి క్రమంగా ధరల పెరుగుదలటోకు, చిల్లర స్థాయిల్లో- ధోరణి ఎందుకు వ్యక్తమైనట్లు అన్న ప్రశ్నకు ఆర్థిక మంత్రి సహేతుకమైన సమాధానం, లేదా వివరణ అంటూ యివ్వడం కాసి, కనిసం ఆ ప్రయత్నం చేసినట్లు కాసీ తోచదు. పైగా కార్మిక ప్రతినిధులతో జరిగిన చర్చల్లో ఆయన ద్రవ్యోల్బణ వ్యతిరేక వ్యూహానికి భంగం కలిగించే "కోర్కెలు" ప్రస్తావన చేయడాన్నిబట్టి కార్మికులు కోరుతున్నట్లు ప్రస్తుతం వారికిసష్టదాయకంగా పరిణమించిన బోనస్‌సూత్రాన్ని పునఃపరిశీలన వంటివి వదులుకోవాలన్నది సూచనగా వ్యక్తమైంది. మరి యిదే వాస్తవమైతే బోనస్ నిరాకరించి, అదనపు డి. ఏ నిర్బంధ పొదుపుచేసి కార్మికుల ద్రవ్యాదాయ స్థాయిని స్తంభింప చేసిన గత 18 నెలల కాలంలోనే ప్రభుత్వం సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్న పై ధరల పెరుగుదల ఎందుకు జరిగినట్లు?

ఇక పారిశ్రామిక రంగం పరిస్థితి చూస్తే ఉత్పత్తి పెంపు ఎగుమతుల ప్రోత్సాహం అన్న పేరుతో గుత్త వర్గాలకు అనేక రాయితీలివ్వడం జరిగింది. అందువల్ల ఆశించిన ప్రయోజనాలు చేకూరలేదని పైగా లేని 'మాంద్యం' సాకు చూపి చుక్కెరలాంటి కొన్ని రంగాల్లో ఉత్పత్తి తగ్గుముఖం పట్టినట్లు ప్రభుత్వ బాధ్యులే నేడు స్వయంగా అంగీకరిస్తున్న దానిబట్టి వారిపట్ల అనుసరించదగు వైఖరి ఏమిటన్న ప్రశ్నను ఉద్దేశపూర్వకంగా మంత్రి దాటవేస్తున్నారు. కార్మికుల ద్రవ్యాదాయాలను స్తంభింపచేసి సంపన్న వర్గాలపై గరిష్ఠ స్థాయి ఆదాయపు పన్ను రాయితీ, కంపెనీ డివిడెండ్ల పంపిణీపై ఆంక్షల తొలగింపు వగైరా చర్యలవల్ల అదనంగా ద్రవ్య చలామణీ ఎంత జరిగింది అన్నది కూడా ఈ సందర్భంగా పరిశీలించదగిన విషయం కాదా?

ఆర్థిక మంత్రి జరిపిన చర్చలో ఎక్కడి కక్కడ ఆ యా వర్గాలకే పరిమితమై సమస్యలను పరిశీలించడం తప్ప మొత్తం ఆర్థికరంగ పరిస్థితిని సమీక్షించి అందుకు తగ్గ విధాన పరమైన చర్యల విషయమే ప్రభుత్వ నైఖరి సూత్రప్రాయంగా నైనా వ్యక్తం కాలేదు. బడ్జెట్ రూపొందించడం, ద్రవ్యపరమైన ఏర్పాటు అన్న అంగీకృత ఆర్థిక విధానాలకు లోబడి వుండాలన్నది సాధారణ సూత్రం. కాగా అందుకు భిన్నంగా సడుస్తున్న మన ఆర్థిక వ్యవహారాల్లోని అవ్యవస్థ ఏమిటో నిరుటి బడ్జెట్‌లోని అంశాలు, తర్వాతి అనుభవంయజుప్పుచేసింది. ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ విస్తరణ, దారిద్ర్య నిర్మూలన, ఉపాధి కల్పన లక్ష్యంగా అధికాధికంగా ప్రభుత్వరంగ పెట్టుబడుల పెంపు, అంతరాల అసమానతల తొలగింపుకు దోహదంచేసే క్రమానుగత పన్నుల వ్యవస్థ - ఈ దిశగా బడ్జెటరీ వ్యూహంలో మార్పులకు ఈ చర్చలు ఆర్థికమంత్రికి ఉపయోగపడితే పరిమితంగానైనా అవి ప్రయోజనం సాధించినట్లు భావించవచ్చు.

స్వావలంబన ప్రజా వ్యతిరేక, సంఘ వ్యతిరేక గుత్త వర్గాల పట్లు సడలింపు ఆర్థిక రంగంలో ప్రభుత్వరంగ అధికాధిక ఆధిపత్య స్థాయి అన్న సర్వజనామోదం పొందిన జాతీయ లక్ష్యాల సాధనలో బడ్జెటరీ ఏర్పాట్లు తగు పాత్ర వహించగలుగు పద్ధతిలో రూపొందించే కృషికి ఈ చర్చలు తగు వాతావరణాన్ని కలుగచేశాయని అపుడు చెప్పొచ్చు.

కాళహస్తితాలూకాలో రోడ్ల మరమ్మత్తులకు రు. 26 లక్షలు

శ్రీకాళహస్తి, డిసెంబర్ 15

తుపాన్ వల్ల శ్రీకాళహస్తి తాలూకాలో గండ్లుపడిన రోడ్ల మరమ్మత్తులకు రు. 26 లక్షలు కావాలసివుంటుందని ఆర్.అండ్ బి. సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ హెచ్. రామేంద్రరావు తెలియచేశారు.

తాలూకాలో 38 చోట్ల రోడ్లకు గండ్లు పడ్డాయని ఆయన తెలిపారు.

శ్రీకాళహస్తి, పుత్తూరు తాలూకాలో కల్వర్టులను, బ్రిడ్జిలను తాత్కాలికంగా నిర్మించేందుకు మొత్తం రు. 195 లక్షల వరకు కావలసివుంటుందని చెప్పారు.

కడపజిల్లాలో రోడ్ల మరమ్మత్తుకు రు. 12 లక్షలు, భవనాలకు రు. 4 లక్షలు, తిరుపతి డివిజన్‌లో భవనాలకు రు. 5 లక్షలు కావాలి.

శాసనసభ్యులు శ్రీ ఎ దశరథరామిరెడ్డి చేసిన విజ్ఞప్తిని ప్రస్తావిస్తూ పాపానాయుడుపేట రోడ్డు కాసారంరోడ్డును తమకాళ తీసుకున్నదని, అయితే ఐదు సర్వేనుల నిర్వహణకుగాను రోడ్లను అభివృద్ధిపరిచేందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం అమోదించవలసివుందన్నారు. ఈ రెండు రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం తగిన నిధులు విడుదల చేయాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

దెబ్బతిన్న రోడ్లలో రవాణాను పునరుద్ధరించేందుకుగాను కొటూరు, పనిపర బ్రిడ్జిల మరమ్మత్తుకు అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ కె. కె. మునిస్వామి అయన నిర్మించి చేసిన కృషిని ప్రశంసించారు.

గొల్లకండ్రిగలో ప్రాథమిక పాఠశాల భవనం

పుత్తూరు పంచాయతి సమితి ఏరియాలోని గొల్లకండ్రిగ గ్రామంలో గ్రామస్తుల సహకారం, శ్రమదానంతో నిర్మించిన రు. 6 వేల విలువచేసే ప్రాథమిక పాఠశాల భవనానికి వి.డి.వో. శ్రీ యస్ యన్. వెంకటాచారి యీనెల 9 న ప్రారంభోత్సవం చేశారు.

భవన నిర్మాణంలో గ్రామ వి. డి. వో శ్రీ రామ్మూర్తిరావు ప్రత్యేక కృషి చేశారు.

కందుకూరు బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవం

కందుకూరు, డిసెంబరు 15

కందుకూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవం ఈనెల 12న జరిగింది.

సభకు శాసన సభ్యులు శ్రీ యం. ఆదినారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు కోటారెడ్డి, వి. సుందరరామిరెడ్డి, డి. విద్యాసాగరరావు సభలో ప్రసంగించారు.

ఈ సందర్భంగా నిర్వహించబడిన అటల పోటీలలో విజేతలకు బహుమతి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. వి. సుబ్బారావు బహుమతుల నందజేశారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి.వి. రమణారెడ్డి వందన సమర్పణ చేశారు.

ఫిబ్రవరిలో చిత్తూరు జిల్లా విద్యార్థి సదస్సు

తిరుపతి, డిసెంబరు 15

జిల్లాలో ఇంతవరకు చేర్పించిన సభ్యత్వం 1200 కాగా మరో 2300 సభ్యత్వాన్ని చేర్పించాలని, ఫిబ్రవరి మొదటివారంలో జిల్లా విద్యార్థి సదస్సును తిరుపతిలో నిర్వహించాలని చిత్తూరుజిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తల సమావేశం నిర్ణయించింది.

సమావేశానికి శ్రీ డి. శంకర్‌బాబు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు టి. నారాయణ, టి. లక్ష్మీనారాయణ, టి. తుకారేంద్రరెడ్డి, దివాకర్‌లు సమావేశంలో ప్రసంగించారు.

రేణిగుంట, కాళహస్తి, తిరుపతి, మదనపల్లిలో హైస్కూలు విద్యార్థులు సదస్సులను నిర్వహించాలని నిర్ణయించింది.

50 స్కూళ్ల వందాలను, 250 యువజన వందాలను చేర్పించాలని కూడా నిర్ణయించింది.

జనవరిలో జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్ల విద్యార్థి ప్రతినిధులు సమావేశాన్ని నిర్వహించాలని తీర్మానించింది.

వాగ్దానాల అమలుకు సమైక్య ఉద్యమాలు

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు పిలుపు

అదిలాబాద్, డిసెంబరు 15

ప్రభుత్వం ప్రజల కివ్వన వాగ్దానాల అమలుకు సమైక్య పోరాటాలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సి. హెచ్ రాజేశ్వరరావు పిలుపునిచ్చారు.

పెద్దపల్లి గ్రామంలో జరిగిన అదిలాబాద్ తాలూకా కమ్యూనిస్టు పార్టీ శాఖ కార్యదర్శుల శిక్షణా శిబిరం ముగింపు సందర్భంగా యీ నెల 3 వ తేదీన జరిగిన పెద్ద బహిరంగ సభలో శ్రీ రాజేశ్వరరావు ప్రసంగించారు. సభకు తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ బి. శివన్న అధ్యక్షత వహించారు.

దేశంలో వున్న రాజకీయ పరిణామాల పరితంగా ఏర్పడిన సమస్యలను పరిష్కరించు కునేందుకు రైతులు, వ్యవసాయ కార్మికులు, యువజనులు, ఐక్యంగా పోరాటాలు నడిపేందుకు సిద్ధంగా వుండాలని శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

విద్యుత్ సిటి పాడుదల రోడ్డు రవాణా మొదలైన స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ వీటి అమలులో జరుగుతున్న తాత్సారాన్ని, అవకతవకలను తొలగించేందుకు ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలన్నారు.

జిల్లాలో ఏర్పడిన కరవు పరిస్థితుల దృష్ట్యా వాణిజ్య పంటలపై పన్ను మినహాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తాలూకాలో భూములకు సీటి వసతి కల్పించేందుకు సజీవ నదులపై ప్రాజెక్టులు చేపట్టాలని, లిఫ్టు ఇరిగేషన్ ఎత్తకాలను అమలు పరచాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి బలమైన రైతు సంఘాన్ని నిర్మించుకో వలసిన అవశ్యకతను నొక్కి చెప్పారు.

సభలో యింకా శ్రీ గుండెపాటి, శ్రీ రాజారెడ్డి, శ్రీ శంకర్రావు, దాసరెడ్డి, కస్తూరి రాంకిష్టు, శ్రీ లింగన్న తదితరులు ప్రసంగించారు.

విస్తృత రాజకీయ ప్రచార కార్యక్రమం

వరంగల్ జిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయం

వరంగల్, డిసెంబరు 15

ప్రస్తుత దేశ రాజకీయ పరిస్థితిని ప్రజలకు వివరిస్తూ విస్తృత రాజకీయ ప్రచారాన్ని సాగించాలని, డిసెంబరు మాసాంతంలోగా 17 బహిరంగసభలు, 17 జనరల్‌బాడీ సమావేశాలను నిర్వహించాలని వరంగల్‌జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం నిర్ణయం తీసుకుంది.

ఈనెల 11, 12 తేదీలలో జరిగిన ఈ సమావేశానికి శ్రీయుతులు డి. వి. గౌడ్, మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు.

సమావేశంలో రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ నల్లమల గిరిప్రసాదరావు జాతీయ, అంతర్జాతీయ పరిస్థితిపై నివేదిక నిచ్చారు.

పార్టీ నిధి, పార్టీ సభ్యత్వం, పార్టీ పత్రికలు, ప్రజాసంఘాల పని విధానాన్ని చర్చించి నిర్ణయాలను తీసుకుంది.

సమితి సమావేశానికి ముందు జిల్లా కార్యవర్గ సమావేశం శ్రీ తోకల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగింది.

వెంకటాపురంలో సెటిల్‌మెంట్ కార్యాలయం

వెంకటాపురం డిసెంబర్ 15

ఖమ్మం జిల్లా నూగూరు తాలూకాకు సెటిల్‌మెంట్ కార్యాలయాన్ని వెంకటాపురంలో ప్రారంభించారు.

డిప్యూటీ కలెక్టర్ హోదాలో శ్రీ సి. నారాయణ సెటిల్‌మెంట్ ఆఫీసర్‌గా నియమింపబడ్డారు. ఆయనకు సహాయకులుగా ఒక క్లర్కుతో. 5 గురు డిప్యూటీ క్లర్కులతోసహా మొత్తం 66 మంది సిబ్బందిని నియమించారు.

ముఖ్యమంత్రినిధికి విరాళం

నూగూరు తాలూకా రెవిన్యూ సిబ్బంది తుపాను బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి నిధికి ఒకరోజు వేతనం రు. 250 లను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు.

వెంకటాపురం సమితి సిబ్బంది కూడాఒక రోజువేతనాన్నివిరాళంగా ఇవ్వాలనినిర్ణయం తీసుకున్నట్లుగా బి. డి. ఓ. శ్రీ శంకర లింగం తెలిపారు.

కందుకూరులో అంబేద్కర్ వర్ధంతి

కందుకూరు, డిసెంబరు 12

కందుకూరు టి. ఆర్. ఆర్. ప్రభుత్వ కళాశాలకు అనుబంధమైన బాలికల హాస్టలులో డా॥ బి. ఆర్. అంబేద్కర్ 21 వ వర్ధంతి సమావేశం జరిగింది. హాస్టల్ వార్డెన్ శ్రీ ఎస్. జాకబ్ స్వాగతం చెప్పారు.

ఆంధ్రజాతిపితి శ్రీ జి. ధాను ముఖ్య అతిథిగా హరిజన అంబేద్కర్ జీవితాన్ని సంక్షిప్తంగా వివరించి, అయన జీవితంలో ఎదుర్కొన్న సామాజిక అసమానతలు మహోన్నత వ్యక్తిగా రూపొందించజేశాయన్నాడు. అధ్యక్షత వహించిన చరిత్ర శాఖాధిపతి శ్రీ ఎమ్. గంగరాజు అంబేద్కర్‌ను అంతర్జాతీయ మానవతావాదిగా, హేతువాదిగా ప్రశంసించారు.

కుమారి ఎ. సుమతి వందన సమర్పణ చేశారు.

మహిళా సమాఖ్య శాఖ ఏర్పాటు

విజయనగరంలో

విజయనగరం, డిసెంబర్ 15

విజయనగరంలో మహిళా సమాఖ్య శాఖ ఇటీవల ఏర్పాటు చేయబడింది. శ్రీమతి మొకర సుబ్బాయమ్మ కన్వీనర్‌గా అర్గనైజింగ్ కమిటీ ఏర్పడింది.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి 50 మంది మహిళలు హాజరయ్యారు. జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె. గురుమూర్తి సమావేశంలో ప్రసంగిస్తూ, 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలులో మహిళల కర్తవ్యాలను వివరించారు.

తుపాన్ బాధితులకు విరాళం

తుపాన్ బాధితుల సహాయనిధికి విజయనగరం కోఆపరేటివ్ బ్యాంకు పాలకవర్గం రు. 116 ల విరాళం ఇవ్వాలని నిర్ణయించింది.

ఈ మేరకు రైతర్ శ్రీ మొకర అప్పారావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని రైతర్లు పెద్ద ఎత్తున ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఆదర్శ వివాహం

విజయనగరంలో కమ్యూనిస్టు పార్టీ, యువజన సంఘాలఆధ్వర్యాన టి. రామకృష్ణ, కె. రాజేశ్వరీల ఆదర్శ వివాహం జరిగింది.

ఈ వివాహానికి జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ కె. గురుమూర్తి అధ్యక్షత వహించారు.

స్థానిక శాసన సభ్యులు శ్రీ అప్పన్న దొర, మున్సిపల్ స్పెషల్ అఫీసర్ శ్రీ టి. పెదకాపు, కార్మిక నాయకులు శ్రీ మొకర అప్పారావు సందేశాలు నిచ్చారు.

తాలూకా పార్టీ నాయకులు శ్రీ డి. వి. సత్యనారాయణ స్వాగతం పలికారు.

దంపతులిద్దరు కమ్యూనిస్టుపార్టీకి చెరి రు. 5 లు విరాళంగా యిచ్చారు.

విజయనగరం పోస్టల్ డివిజన్ ప్రగతి

విజయనగరం, డిసెంబర్ 15

విజయనగరం పోస్టల్ డివిజన్ 1973 మేలో ఏర్పాటు చేయబడింది. అప్పటికి ఈ డివిజన్‌లో 45 సబ్ పోస్టాఫీసులు, 394 బ్రాంచ్ పోస్టాఫీసులు వున్నాయి.

గత సంవత్సర కాలంలో ఈ డివిజన్‌లో మంచి పురోగతి సాధించబడింది. 6 సబ్ పోస్టాఫీసులు, 19 బ్రాంచ్ పోస్టాఫీసులు కొత్తగా తెరవబడినవి.

ఏజెన్సీ ప్రాంతమయిన పాడేరు, అరకులోయలో ప్రత్యేక అభివృద్ధి సాధించబడింది. గత సంవత్సర కాలంలో ఈ ఏజెన్సీ ప్రాంతాలలో 3 సబ్ పోస్టాఫీసులు, 18 బ్రాంచ్ పోస్టాఫీసులు తెరవబడ్డాయి.

తపాలా రవాణాలో నాలుగు నూతన మెయిల్ సర్వీసులు ప్రారంభించి, 10 సబ్ పోస్టాఫీసులకు, 91 బ్రాంచ్ పోస్టాఫీసులకు అధిక సౌకర్యాలను కల్పించటం జరిగింది.

పోస్టల్ సేవింగ్స్ బ్యాంకులో 1326 కొత్త అకౌంట్లు, రికరింగ్ డిపాజిట్‌లో 4138 నూతన అకౌంట్లు చేర్పించటం జరిగింది.

సూళ్ళూరుపేట తా॥లో మంత్రి శ్రీ అంజయ్య పర్యటన

సూళ్ళూరుపేట, డిసెంబరు 15

ఇటీవల సంభవించిన తుపానులు, వరదలు వల్ల సూళ్ళూరుపేట తాలూకాలో పెద్ద ఎత్తున గండ్లుపడిన కడలూరు చెరువును, పంట పొలాలలో 4 అడుగులకు పైగా ఇసుకమేటలు వేయబడిన పెంగలవాగు ప్రాంతాన్ని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ అంజయ్య సందర్శించారు.

కొటుపులూరు ప్రాంతంలో పంటపొలాలలో ఇసుకమేటలను ఆయన సందర్శించారు. పంటపొలాలలో నుండి ఇసుకమేటలను తొలగించేందుకు బుల్‌డోజర్లను సరఫరా చేయగలమని శ్రీ అంజయ్య హామీ ఇచ్చారు.

తరువాత కన్యకాపరమేశ్వరి ఆలయాన్ని కూడా ఆయన సందర్శించారు.

శాసనసభ్యులు శ్రీ వి. వెంకటసుబ్బయ్య, సమితి మాజీ అధ్యక్షులు శ్రీ బి. పేరిరెడ్డి, యూత్ కాంగ్రెస్‌కు చెందిన శ్రీ వి. మాధవరావు మంత్రికి మెమోరాండాలు సమర్పించారు.

యాజమాన్యంలో కార్మికుల భాగస్వామ్యంపై గోష్ఠి

విశాఖపట్నం, డిసెంబర్ 15

ప్రాంతీయ కార్మిక అధ్యయన బైరెడ్డ రేట్, విశాఖపట్నం ఆధ్వర్యాన ఈ నెల 9 నుండి 11 వరకు స్థానిక శ్రీరామనగర్‌లోని ఫెర్రోఅల్లాయిస్ కార్పొరేషన్ ఆవరణలో "యాజమాన్యాలలో కార్మికుల భాగస్వామ్యం" అనే అంశంపై గోష్ఠి జరిగింది.

ఈ కార్పొరేషన్‌లో షాప్, బ్లోర్, ప్లాంట్ స్థాయి సంఘటలలోని కార్మిక, యాజమాన్య ప్రతినిధులు గోష్ఠిలో పాల్గొన్నారు.

గోష్ఠిని ఫెర్రో అల్లాయిస్ కార్పొరేషన్ లేబర్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ శ్రీ కె. వి. రమణ ప్రారంభించారు.

కార్మిక విద్యా కేంద్రం రీజనల్ డైరెక్టర్ శ్రీ యస్. యస్. నరసు అధ్యక్షత వహించారు.

క్షయ, గుండెజబ్బుల కార్యకర్తల రాష్ట్రస్థాయి 6 వ మహాసభ

నెల్లూరు, డిసెంబరు 15

ఆంధ్రప్రదేశ్ క్షయ, గుండెజబ్బుల అసోసియేషన్ కార్యకర్తల రాష్ట్రస్థాయి 6 వ మహాసభ డిసెంబరు 11 వ తేదీన ఇక్కడ జిల్లా పరిషత్ హాలులో జరిగింది. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

అభ్యుదయసంఘం అధ్యక్షులు శ్రీ ఆర్. ఎల్. రెడ్డి స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్, ప్రధాన సందేశాలను నెల్లూరు టి.బి. ఆసుపత్రి సూపరింటెండెంటు డాక్టర్ వి. గోవిందస్వామి చదివారు.

జిల్లాలో టి.బి. కేంద్రాల పనివిధానంపై డా॥ ఉమాపతి కృషిని గూర్చి డాక్టర్ డి. చిట్టిశేషు ప్రసంగించారు.

టి. బి. డాక్టర్ల నుండి 50శాతం మందిని ఉన్నత పదవులకు రిక్రూట్ చేసుకోవాలని రాష్ట్రసంఘం విజ్ఞప్తి చేసింది.

నెల్లూరు టి. బి. ఆసుపత్రి సిబ్బంది ఒక రోజు వేతనం 2,375 రూపాయలను నెల్లూరు వరద బాధితుల సహాయ నిధికి, రాష్ట్ర అసోసియేషన్ రు. 5 వేలు సహాయం అందజేశారు.

చిన్నతరహా నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ అనం వెంకటరెడ్డి సదస్సు ప్రారంభించారు.

తర్వాత 11, 12 తేదీల్లో జాతీయ విజ్ఞానంపై సదస్సులు జరిగాయి.

కామర్స్‌లో పి. హెచ్. డి.

వాల్తేర్, డిసెంబర్ 13

శ్రీయర్రన్నపూడి రంగారావుకుకామర్స్‌లో పి హెచ్. డి డిగ్రీ ఇవ్వాలని ఆంధ్రా యూనివర్శిటీ నిర్ణయించింది.

కాకినాడతాలూకాలో అన్ని గ్రామాలూ రెవిజన్ : ఆర్. డి. ఓ వివరణ

కాకినాడ, డిసెంబరు 15

కాకినాడ అర్బన్‌లో ఇంటిపన్ను పెంచుతూ చేయని జగన్నాథపురం దుర్గాడ మీద ఉన్న అన్ని గ్రామాలకు రెవిజన్ బిల్లు రైయింది.

సామర్లకోట పంచాయతీసమితి జనరల్ బాడీ సమావేశంలో ప్రసంగిస్తూ కాకినాడ ఆర్. డి. ఓ ఈ విషయం చెప్పారు.

సహకార ద్యాంకు రిచ్చిన స్వల్పకాలిక ఋణాలను మధ్య కాలిక ఋణాలుగా మార్చటం కూడా జరిగిందన్నారు.

తాలూకాలో చౌక డిపోల ద్వారా పంచదారికి 6 వేల క్వింటాళ్ళ బియ్యం, రోడ్ల మరమ్మత్తుకు రు. 20 వేలు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు.

శ్రీ ఎ. వి. నరసారెడ్డి మృతి

గూడూరు, డిసెంబరు 13

నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలో ఈ నెల 4 వ తేదీన ప్రముఖ కాంగ్రెస్ వాది శ్రీ ఎనుగ వెంకటనరసారెడ్డి మృతి చెందాడు.

మృతి చెందిన అనంతరం స్వగ్రామమైన పార్లపల్లికి తీసుకుపోయారు.

వీరు వ్యక్తిగత సత్యాగ్రహోద్యమంలో జైలుకు వెళ్ళారు. వీరికి ఐదుగురు కుమారులు. వీరు గూడూరులో మైకా వ్యాపారులు.

కుటుంబ నియంత్రణ శిబిరంలో లాటరీ

కనిగిరి, డిసెంబరు 13

నవంబరు ఒకటవ తేదీ నుండి ప్రకాశం జిల్లా కనిగిరిలో జరిగినమొదటి 500 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్న వారి నెంబర్లు నమోదుచేసి లాటరీ తీశారు. కనిగిరి తాలూకా వేములపాడు గ్రామానికి చెందిన శ్రీ ఇట్టం చినవెంకయ్యకు మొదటి బహుమతి హెర్క్యులిస్ సైకిల్ వచ్చింది.

కనిగిరి సమితి స్పెషల్ ఆఫీసర్, కందుకూరు ఆర్. డి. ఓ. శ్రీ పి. సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఈ శస్త్ర చికిత్సలు జరిగాయి. ఇంతవరకు కనిగిరి కేంద్రంలో మొత్తం 1183 శస్త్ర చికిత్సలు జరిగాయి. కనిగిరి మండలి వికాసాధికారి శ్రీ ఎం. రామచంద్రరావు శాసన సభ్యులు శ్రీ ఎన్. పాపిరెడ్డి తదితరులు కుటుంబ నియంత్రణ పాటించాలని ప్రజలకు ఉద్బోధించారు.

కావలి తాలూకాలో తుపాన్‌బాధితులకు సహాయ కార్యక్రమాలు

కావలి, డిసెంబరు 15

నెల్లూరు జిల్లా కావలి తాలూకాలో, తుపాను మూలంగా ఇండ్లు పడిపోయిన వారికి రు. 75 లేక 150 రూపాయల దాపున రు. 22 లక్షలు పంపిణీ చేశామని, పొగాకు బ్యారన్లు పడిపోయిన రైతులకు రు. 500 మొదలు రు. 5 వేల వరకు మొత్తం రు. 7½ లక్షలు పంపిణీ చేశామని, బియ్యం రు. 1.80 చొప్పున తాలూకా మొత్తంగా 200 టన్నులు, కావలి పట్టణంలో 30 టన్నులు సరఫరా చేసినట్లు తహశీల్దారు శ్రీ వి. కృష్ణమూర్తి ఇటీవల పత్రికలవారికి తెలియజేశారు. కుటుంబానికి 20 కిలోల చొప్పున ఇస్తున్నామని చెప్పారు.

పట్టణంలో రోడ్ల కిరువైపుల చిన్న గుడిశల్లో నివసిస్తున్న ప్రజలు ఇటీవల తుపానుకు ఎక్కువగా గురయ్యారు. దాదాపు గుడిసెలన్నీ కూలిపోయాయి. ఇండ్లు నిర్మించుకునేందుకు ఉదయగిరి రోడ్డుకు దక్షిణంగా భూమిని డిఫారెస్టుచేసి అప్పట్ల వీరికి ఇండ్ల స్థలాలు కేటాయించారు. ప్రభుత్వం యిచ్చే రు. 150 గాకుండా సేవ్ ద్యాంకు ద్వారా రు.150 యిప్పించి గుడిసెలు నిర్మించి ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇక్కడమొత్తం వెయ్యి కుటుంబాలకు వసతి కల్పించే కార్యక్రమం చేపట్టాలని ఆర్. డి. ఓ., మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్లు అలోచిస్తున్నారు.

ఇండ్లు నిర్మించుకొనే రోజుల్లో వీరికి 1½ కిలోల బియ్యం, రు. 10 నగదు ఇస్తున్నారు. ఇండ్ల నిర్మాణానికి అవసరమైన వనరులు తదితర కార్యక్రమాలన్నీ పరిశ్రమల డిప్యూటీ డైరెక్టర్ శ్రీ డి. బంగారు రాజు పర్యవేక్షిస్తున్నారు.

(వి.వి.)

టీచర్లకు 8 నెలల జీతాలు చెల్లింపు

శ్రీకాకుళం, డిసెంబర్ 15

శ్రీకాకుళంజిల్లాలో 19 పంచాయితీ సమితులలోపనిచేస్తున్న 160మంది వి. ఇ డి ఉపాధ్యాయులకు గత 8 నెలలుగా యివ్వవలసిన జీతాల కొరకు రు. 7 లక్షలను జిల్లా విద్యాధికారి శ్రీ మలి వి. వి. సర్వు దాయమ్మ విడుదలచేశారు

జీతాల బకాయిలను చెల్లించి విడుదలచేయటంవల్ల జిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పార్వతీశ్వర కర్మ హర్షం ప్రకటించారు.

జిల్లాలో యింకా జీతాలు యివ్వవలసిన 52 మంది వి. ఇ.డి టీచర్లకు కూడ తగిన నిధులను విడుదలచేయాలని శ్రీ కర్మ జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు.

యర్రగుంట్లలో స్టేట్ బ్యాంక్ బ్రాంచీ

కడప, డిసెంబర్ 15

యర్రగుంట్ల గ్రామంలో అప్‌గ్రేడ్ చేయబడిన స్టేట్ బ్యాంక్ బ్రాంచికి కమలాపురం శాసనసభ్యులు శ్రీ ఆర్. నీలారామయ్య ఈ నెల 8 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

ప్రారంభోత్సవ సభకు జిల్లా కలెక్టర్ శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షతవహిస్తూ పారిశ్రామికంగా యర్రగుంట్ల అభివృద్ధి చెందేందుకు అపార అవకాశాలున్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న యర్రగుంట్ల సిమెంట్ ఫ్యాక్టరీ ప్రాజెక్టు మేనేజర్ శ్రీ నారాయణ్ మాట్లాడుతూ బ్యాంక్ బ్రాంచి అప్‌గ్రేడ్ చేయటం వల్ల ఫ్యాక్టరీకి ఎక్కువ లాభం చేకూరుతుందన్నాడు.

స్టేట్ బ్యాంకు ఏరియా సూపరింటెండెంట్ శ్రీ వి. వి. రమణ మాట్లాడుతూ 2 వేల మందికి విభిన్న తరగతుల వడ్డీ రేట్లపై రు. 9.20 లక్షల రుణాలిచ్చినట్లు చెప్పారు.

సభలో శ్రీ శివారెడ్డి, శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ వెం

టెండరు నోటీసు

నెహ్రూ జూలాజికల్ పార్క్, హైదరాబాద్‌లో ఈ క్రింద తెలిపిన కాంట్రాక్టులకు క్రింద పేర్కొన్న తేదీలలో సాయంత్రం 2—30 గంటల వరకూ చిరునామాగా వేసినవి టెండర్లు కోరుచున్నాము. టెండరు ఫారాలను ఒక్కొక్క దానికి రు. 1/- చెల్లించి పని రోజైనా పని వేళలలో ఈ క్రింద సంతకందారుని కార్యాలయం నుండి పొందవచ్చు.

టెండర్లు ప్రతి కాంట్రాక్టు కెదురుగా తెలిపిన తేదీలలో మధ్యాహ్నం 3 గంటలకు టెండరుదారులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడతాయి.

ప్రతి టెండరుకు క్రింద ప్రతి రేజుకు ఎదురుగా తెలిపిన విధంగా ఎర్నెస్టు మనీ డిపాజిట్‌ను ఈక్రింది సంతకం దారుని వద్ద పైన పేర్కొన్న తేదీ, గంటల లోపుగా డిపాజిట్ చేసి రసీదును టెండరుకు జతపరచాలి. అమోదించబడిన టెండరు దారులకు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ తిరిగి చెల్లించబడుతుంది. పోటీలో గెలిచిన టెండరుదారుల విషయంలో ఎర్నెస్టుమనీ డిపాజిట్‌ను టెండరు మొత్తం చెల్లింపులో సర్దుబాటు చేయడం జరుగుతుంది. వీరు టెండరు మొత్తాన్ని కంట్రాక్టు షరతుల కనుగుణంగా ప్రతి రేజుకు ఎదురుగా తెలిపిన రేజు ప్రారంభమయ్యే తేదీకి ముందుగా చెల్లించాలి.

క్రమ సంఖ్య	రేజు కిచ్చేవాయిదా పేరు	కాలం	ఎర్నెస్టు మనీ	టెండర్ ఫారం ఖరీదు	టెండర్ల స్వీకరణ తెరిచే తేదీ
1)	సైకిల్ స్టాండ్ నిర్వహణ	25-12-76 నుండి 24-12-77	ఒక సంవత్సరం 300/-	అంబేనమ్	20-12-76
2)	రెండు బిస్కెట్ బండ్లు నడపడం	21-1-77 నుండి 20-1-78	ఒక సంవత్సరం 200/-	డిపో	6-1-1977
3)	బస్ట్రిమ్ బూత్ నిర్వహణ	6-1-77 నుండి 5-1-79	రెండు సంవత్సరాలు 300/-	రెండు వాయిదాలు	27-12-76

కాంట్రాక్టరుకు సంబంధించి యితర విషయాలు షరతులు ఏ పని రోజైన కార్యాలయం పని చేసే వేళలో డైరెక్టర్ కార్యాలయం నెహ్రూ జూలాజికల్ పార్క్ నుండి తెలుసుకోవచ్చును.

(సం.) పుష్పకుమార్
డైరెక్టర్
నెహ్రూ జూలాజికల్ పార్క్ : హైదరాబాద్.

Dipr/2041/76

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్
టెండర్ - కమ్ - అక్షన్ సేల్స్ నోటీసు

హైదరాబాద్, విజయవాడల్లో రద్దు వస్తువులు

టెండర్ - కమ్ - అక్షన్‌లమ్మకానికి వస్తువులు :- వెహికల్స్

ఇంజన్, గేరబాక్సులు, క్రాంక్ షాఫ్టులు, వాటింగ్ ప్లాంబులు, లేకెజెస్‌లు, ఎలక్ట్రికల్ స్క్రూస్, బ్రంట్ అండ్ రియర్ హబ్‌లు, గేరింగ్స్ మరియు రింగ్‌లు, బ్రేక్ డ్రమ్స్ బ్రేక్ అండ్ క్లచ్, అల్యూమినియం ఇంగోట్స్, అల్యూమినియం రబ్బింగ్స్(కొత్త, పాతవి) రేడియేటర్లు, యు. యస్. స్క్రాప్సు, ఫోర్ ఇంజన్ అయిల్ బారెల్స్ 205 లీటర్లు, రేడియేటర్ కాచింగులు, స్ప్రింగ్ బ్లేడ్స్, బారెల్స్‌లో సహా ఉపయోగించే ఇంజన్ ఆయిల్, ప్లాబులు, ట్యూబులు, గేరబాక్స్ షాఫ్టులు, పిస్టన్‌లు, పెనియన్స్‌తో క్రేన్‌షాఫ్ట్స్, బ్రేక్ స్టార్టర్లు, బేరింగులు, యస్. ఐ. పి. స్ప్రింగ్, ట్రిప్లింగ్ పెషిన్స్, టైలాన్ టైర్స్ 900x20, 8.25x20 టైర్లు, మిస్సిలేనియస్ టైర్లు మరియు రిక్లయిమడ్ ప్లాంట్, ఆర్. యం. ఎ. పార్టులు తదితరాలు.

హైదరాబాద్ స్టోర్స్ వద్ద స్క్రాప్ సోలిడ్ స్టోర్‌లు :

(1) బ్రిస్టల్ స్టోర్స్
(2) ఓల్డ్ అలిటియన్ స్టోర్స్
(3) గెట్టర్స్
(4) యస్. యం. సి. & కెవరిటెడ్
(5) సియక్స్ 19 & 9.
(6) బార్బర్ స్టోర్స్
(7) గార్డనర్ స్టోర్స్.
(8) పెర్కిన్స్ యస్ ఐ పి.
(9) మెడోస్ ఇంజన్ . యస్ ఐ.పి.
(10) లేలాండ్ కిస్సో.
(11) లేలాండ్ కామెట్.
(12) మిస్ లేనియస్ డి.యస్..8.
(13) యస్. ఐ. సి. ఎలిమెంట్స్ (యస్ సి.)

వేలంపాట అమ్మకం క్రింద వస్తువులు

ఎలక్ట్రికల్ వైర్స్, స్ప్రింగ్ బ్రాకెట్స్ అండ్ లింక్స్, వేస్టుపేపర్ రద్దీడ్, బ్రేక్ లైనర్స్, అలాయ్ వైర్స్, (హ్యూయల్) 20/20 వాటర్ టిన్స్, స్లాయిపీల్ హూసింగ్స్, రబ్బర్ కటింగ్స్, అల్యూమ్యార్స్, కాపర్‌వైర్, టార్పాలిన్స్, బరన్ స్క్రాపితో బ్రాస్, బ్రాస్‌స్క్రాప్, సీటు ఫ్రేమ్స్, టీలవుడ్ స్క్రాప్ మొదలగునవి "ఉన్నవి ఉన్నట్టు"గా

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ జనరల్ మేనేజరుగారి అనుమతితో ఈ క్రింది తేదీలలో వేలం జరుగును.

20-1-1977 నుండి 22-1-1977 వరకు హైదరాబాద్‌లో,
24-1-1977 నుండి 26-1-1977 వరకు విజయవాడలో.

పైన తెలియచేసిన రోజుల్లో వేలం పూర్తి గాకపోతే తదుపరి రోజుల్లో పనివేళలలో పూర్తి చేయబడుతుంది.

అమ్మకం టెండర్ ఫారాలు, రు. 5/- (ఐదు రూపాయలు మాత్రమే) కొట్టుం చెల్లించి లేదా రు 7 మనియార్డరు ద్వారా పంపించి (ఈ మొత్తము తిరిగి యివ్వబడదు) హైదరాబాద్‌లో అమ్మకపుటికి స్టోర్సు అధికారి (డిస్పోజల్) ఎ.పి.ఎస్ ఆర్.టి.సి. ముషీరాబాద్, హైదరాబాద్, విజయవాడలలో అమ్మకపుటికి స్టోర్సు అధికారి (డిస్పోజల్) పద్మావతిపురం విజయవాడ నుండి 20-12-1976 నుండి పొందవచ్చు. టెండర్ ఫారాలు యివ్వడానికి ఆఖరు తేదీ హైదరాబాద్‌కు సంబంధించి 19-1-1977, విజయవాడకు సంబంధించి 23-1-1977.

సీలు వేయబడిన స్టాండర్ ఫారాలు పైన తెలియచేయబడిన స్టోర్సు అధికారుల చిరునామాకు పంపాలి. మొదటి రోజు వేలం ప్రారంభించడానికి ఒక గంట ముందుగా యివి చేరాలి.

సీలు వేయబడిన టెండర్ ఫారాలు పైన తెలియచేయబడిన స్టోర్సు అధికారుల చిరునామాకు పంపాలి. మొదటి రోజు వేలం ప్రారంభించడానికి ఒక గంట ముందుగా యివి చేరాలి.

చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్,
(జి యస్.)

APSRTC/359/76.

తేరగ రాష్ట్రం అదర్శ కృషి

ప్రాజెక్టు నిర్మాణంలో ప్రజా సహకారం

తిరుపతి, డిసెంబరు 15

కేరళలోపల్లా పెద్దదైన కల్లాడ ఇరిగేషన్ ప్రాజెక్టువద్ద ఈ నెల 27 వ తేదీన శ్రమదానం ప్రారంభం కానున్నది.

ఐక్యసంఘటనలోని పాలకపార్టీలు శ్రమదాన కార్యక్రమానికి 80 వేల మంది కార్యకర్తలను పంపడానికి నిర్ణయించాయి. ఈ కార్యకర్తల శ్రమదానాన్ని 4 కిలోమీటర్ల పొడవుగల ప్రాజెక్టుకాలువ త్రవ్వడానికి వినియోగిస్తారు. 4 కిలోమీటర్ల కాలువ త్రవ్వడానికి దాదాపు లక్ష 75 వేల మంది కార్మికులు అవసరమని అంచనా.

ఈ శ్రమదానం రెన్నెళ్ళ పాటు అవిచ్ఛిన్నంగా కొనసాగుతుంది. రోజూ రెండువేలమంది త్రవ్వకం కార్యక్రమంలో పాల్గొంటారు. ఇందులో పాల్గొనే వివిధ పార్టీల కార్యకర్తలకు సభ్యత్వం ఉచిత ఆహార, నివాస, వైద్య సౌకర్యాలు కల్పిస్తుంది. వేతనం మాత్రం ఇవ్వడు.

ఇటీవల క్విలన్ జిల్లా అదూర్‌లో జరిగిన అఖిల పక్ష సదస్సులో కల్లాడ ప్రాజెక్టు పనిని త్వరితం చేయడానికి నిర్ణయించారు. వివిధ పార్టీల ప్రతినిధులు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, ప్రజా సంఘాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ప్రాజెక్టు కార్యక్రమానికి హాజరై సహకారం సంపూర్ణ సహకారం ప్రకటించారు.

ఈ సదస్సులో రెండు ప్రజా కమిటీలు రూపొందించారు. మొదటిదేమో శ్రమదాన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. రెండవదేమో పేషనల్ స్కీంగ్సు పథకం కింద ప్రాజెక్టు కోసం వనరులు సేకరించే కార్యక్రమాన్ని చూసుకుంటుంది.

క్విలన్ జిల్లాలోని ఈ కల్లాడప్రాజెక్టు పని సరిగ్గా ఏడేళ్ళ క్రితం ప్రారంభమైంది. అయితే పని మాత్రం 15 శాతం మాత్రమే పూర్తయింది. ఇంతవరకు రు. 10 కోట్లు ఖర్చయింది. మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి రు. 13 కోట్లు ఖర్చవుతుందని 1961 లో అంచనా వేశారు. అయితే కాలం గడిచేకొద్దీ అన్ని ప్రాజెక్టులాగే ఈ ప్రాజెక్టు ఖర్చు కూడా 7.46 కోట్లకు పెరిగి పోయింది.

పూర్తయ్యాక ఈ ప్రాజెక్టు క్విలన్, అలెప్పీ జిల్లాల్లో 62 వేల హెక్టార్లకు నీటి సౌకర్యం కల్పిస్తుంది. వరితంగా 1 లక్షల 18 వేల టన్నుల ఆహార ధాన్యాలు అదనంగా పండే అవకాశం వుంది.

ప్రాజెక్టు పనిని త్వరితగతిని పూర్తి చేసే ఉద్దేశంతో శ్రమదాన కార్యక్రమం తలపెట్టారు.

ఎదేమైనా 1979 ప్రారంభంనాటికి ప్రాజెక్టును కనీసం పాక్షికంగా నయినా పూర్తిచేయాలని నిర్ణయించారు. ఇందు కోసం ఈ మధ్య కాలంలో కనీసం 13 కోట్లు ఖర్చుపెట్టాల్సి వుంటుంది.

గతంలో లక్ష గృహాల నిర్మాణం పథకంసందర్భంగానూ, గ్రామీణప్రాంత తిరిగి నమీకరణ కార్యక్రమం సందర్భంగానూ, లక్ష్మీదుమఖం కరకట్ట నిర్మాణం సందర్భంగాను అవసరమైన ప్రదానమీకరణ చేసిన అనుభవం కేరళ ప్రభుత్వానికి వుంది కాబట్టి కల్లాడ ప్రాజెక్టులో శ్రమదానాన్ని కూడా నిర్వహించవచ్చునని అటు అధికారులు ఇటు రాజకీయ పార్టీల ప్రతినిధులూ ఉభయులూ అశాభావంతో ఉన్నారు (బి. పి. ఏ)

దక్షిణాఫ్రికాలో ఎడిటర్ అరెస్టు

జోహన్స్‌బర్గ్, డిసెంబరు 15

దక్షిణాఫ్రికాలో అత్యధిక అమ్మకాలుగల నల్లవారి పత్రిక "వర్ల్డ్" సంపాదకుడు పెర్సీ కొడోకాను నిన్న ఇక్కడ అరెస్టు చేశారు.

"అయనను ఎక్కడి నిర్బంధిరచారో ఎందుకు నిర్బంధించారో తెలుసుకోవడానికి ప్రయత్నం యత్నిస్తున్నాం. తర్వాత తీసుకోవలసిన చర్య గురించి నిర్ణయిస్తాం" అని వర్ల్డ్ ముద్రణ ప్రచురణ జనరల్ మేనేజర్ జాన్ మాథ్యాండ్ చెప్పారు.

తెల్లవారకముందు ఎనిమిదిమంది పోలీసులు తమ ఇంటికివచ్చి కోడోకాను నిర్బంధించారని అయన భార్య చెప్పింది. ఆయనను ఫీనుకు వెళ్ళేముందు ప్రశ్నలు వేశారని ఆమె అన్నది.

ప్రశ్నించేందుకు ఆయనను నిర్బంధించామని భద్రతా దళాల ప్రతినిధి ప్రకటించారుగాని వివరించలేదు.

కొడోకా వయస్సు 38 సంవత్సరాలు. మూడేళ్ళుగా వర్ల్డ్ ఎడిటర్‌గా ఉంటున్నారు. గత సెప్టెంబర్‌లో అమెరికా విదేశాంగ మంత్రి దక్షిణాఫ్రికా వచ్చినపుడు కలుసుకున్న ఆఫ్రికన్ ప్రముఖులలో ఆయన ఒకరు.

హార్వర్డ్ యూనివర్శిటీ (అమెరికా)లో స్కాలర్ షిప్‌తో ఏడాది పాటు చదువుకున్న తర్వాత గత జూన్‌లో - సాపిటోలో దమన కాండ జరుగుతున్న సమయానికి దక్షిణాఫ్రికా తిరిగి వచ్చాడు.

వర్ల్డ్ పత్రిక విలేకరులు, ఫోటోగ్రాఫర్లలో అనేకమందిని అన్నటినుండి భద్రతా పట్టాలక్రింద అరెస్టుచేసి, విచారణ లేకుండా నిరవధికంగా ప్రభుత్వం నిర్బంధిస్తోంది.

కోడోకా నిర్బంధానికివెంటనే వంశాయక్షి ఇవ్వాలని దక్షిణాఫ్రికా జర్నలిస్టుల సంఘం డిమాండ్ చేసింది.

అణ్వాయుధాలు పెంచేందుకు కార్టర్ సుముఖత

వాషింగ్టన్, డిసెంబరు 15

కీలకాయుధాల పరిమితిపై సోవియట్‌తో చర్చలలో చురుగ్గా జోక్యపోతే అమెరికా అణ్వాయుధ పాటవాన్ని పెంచుకొనని అమెరికా అధ్యక్షుడైన జిమ్మీ కార్టర్ సూచించారు.

"అణ్వాయుధాలపై మొత్తంగా అదనపరిమితిని తగ్గించడంతో సోవియట్‌లో సమం పురోగతి సాధించలేకపోతే కీలకాయుధాల ప్రయోగ వ్యవస్థలపై మన పెట్టుబడులు విస్తరించాల్సి ఉంటుంది" అని నిన్నటి పత్రికా గోష్ఠికి కార్టర్ అన్నారు.

పదవీవిరమణ చేయనున్న భోస్టన్ ప్రభుత్వ నాయకుల వైఖరి కూడా యిదే.

చర్చల్లో "పురోగతి" అంటే ఏమి, జరగాలో, అది జరగడానికి కాలపరిమితి ఉండాలో లేదో కార్టర్ పేర్కొనలేదు.

నెలల తరబడి ప్రతిష్టంభనలో ఉన్న కీలకాయుధ పరిమితి చర్చలు, కార్టర్ జనవరిలో పదవీ స్వీకారం చేసే దరహా విరామ కాలంలో ఉన్నాయి.

బాంబు ప్రేలుడులో ముగ్గురు మృతి

లక్నో, డిసెంబర్ 15

బార్దాన్ విమానాశ్రయంలో గత రాత్రి బాంబు ప్రేలుడు వల్ల ముగ్గురు మరణించారు.

అనేకమంది గాయపడ్డారని ఇరాక్ నేడు ప్రకటించింది.

40 మంది గాయపడ్డారని జపాన్ ఎయిర్ లైన్స్ వారు చెప్పారు. రాని ధృవీకరణ లేదు. ప్రేలుడులో ముగ్గురు జపాన్ వారికి గాయాలు తీవ్రంగా తగలలేదని, బాగ్దాద్ అస్పత్రిలోనుండి వారిని ఒక చార్టరులో విడుదల చేస్తారని టోక్యోలో విదేశాంగశాఖ తెలిపింది.

వార్తా పత్రికల్లో సి.ఐ.ఏ. జోక్యం

ప్రముఖ కాలమిస్టు విమర్శ

న్యూయార్క్, డిసెంబరు 15

పాశ్చాత్య వార్తా పత్రికలు జరుగుతున్న దేశాలకు సంబంధించిన వార్తలను పూర్తిగా విస్మరిస్తున్నాయని ప్రముఖ కాలమిస్టు వాల్టర్ లిప్మన్ విమర్శించారు.

జరుగుదేశాల, వర్తమాన దేశాల వార్తలను ఆ పత్రికలు విస్మరించడంలో కొంత సి.ఐ.ఏ. పాత్ర కూడా వున్నదని ఆయన విమర్శించారు.

తృతీయ ప్రపంచంలో ఏదో గొప్ప వ్యక్తి పైవరిత్యమో, లేదా తత్రుల్యమైన గొప్ప సంఘటనో సంభవిస్తే తప్ప ఆ పత్రికలు ఆ దేశాల మామూలు వార్తలను ప్రకటించడం లేదన్నారు.

జరగబోయే యునెస్కో సహవేశంలో వార్తా విధానంపై చర్చించనున్నారని ఆయన తెలిపారు. వార్తా పత్రికలలో సి. ఐ. ఏ. జోక్యాన్ని ప్రస్తావిస్తూ అది అమెరికా జర్నలిస్టులలో తన సంబంధాలను దాదాపు పూర్తిగా తెంచుకున్నదేకాని ఏదేశ జర్నలిస్టులకో యింకా తెంచుకోలేదని అమెరికాకు చెందిన ఆ జర్నలిస్టు విమర్శించారు.

ఐ. రా. స. సోవియట్ శాశ్వత ప్రతినిధిగా ట్రొయానొవిస్కి

మాస్కో, డిసెంబరు 15

జపాన్‌లో పనిచేసిన సోవియట్ మాజీ రాయబారి అలెక్సి ట్రొయానొవిస్కిని ఐక్యరాజ్య సమితిలో సోవియట్ యూనియన్ శాశ్వత ప్రతినిధిగా నియమించారు.

ఐక్యరాజ్య సమితిలోని భద్రతా సమితికి కూడా సోవియట్ ప్రతినిధిగా వ్యవహరిస్తాడు.

విదేశాంగ శాఖ డిప్యూటీ మంత్రి యకోవ్ మాలిక్ స్థానే ట్రొయానొవిస్కి నియమింపబడ్డాడు. ఆయన వయస్సు 57 సంవత్సరాలు. అయన 1967నుండి జపాన్‌లో రాయబారిగా పని చేశారు.

టోక్యో నుండి గత మే మాసంలో తిరిగి వచ్చినప్పటి నుండి సోవియట్ యూనియన్ విదేశాంగ శాఖ యాన్పు విభాగానికి అధిపతిగా వున్నాడు.

రైల్వేలలో అప్రెంటిస్‌ల సంఖ్య రెట్టింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

20 అంశాల ఆర్థిక కార్యక్రమంక్రింద రైల్వేలలో అప్రెంటిస్‌ల సంఖ్య రెట్టింపు అయింది

సంవత్సరానికి గతంలోవున్న 6 వేల మందిగాక, అప్రెంటిస్‌ల సంఖ్య ప్రస్తుతం 14 వేలకు పెరిగింది.

కేవలం వర్క్‌షాపులలో మాత్రమే గాక ప్రస్తుతం లోకో షెడ్‌లు, ప్రింటింగ్ ప్రెస్‌లలో కూడా అప్రెంటిస్‌లను చేర్చుకున్నారని ఒక అధికార ప్రకటన తెలిపింది.

కుటుంబ నియంత్రణ అమల్లో సహకార సంఘాల భాగస్వామ్యం

న్యూఢిల్లీ, డిసెంబరు 15

కుటుంబనియంత్రణ కార్యక్రమాల అమలులో దేశంలోని సహకార సంఘాలు కూడా భాగస్వాములు అవుతాయి.

కేంద్ర పౌర సరఫరాలు, సహకారశాఖ మంత్రి శ్రీ సయ్యద్ మీర్‌ఖాసిం అధ్యక్షతన యిటీవల జరిగిన సహకార సంఘాల సలహా సంప్రదింపుల కమిటీ సమావేశంలో పై మేరకు ఏడుసంవత్సరాల విధానాన్ని రూపొందించడం జరిగింది

ఈ కార్యక్రమంక్రింద జాతీయ, రాష్ట్రీయ సహకార సంఘాల పాలకవర్గాలు డైరెక్టర్లు, ప్రతి ఒక్కరూ కుటుంబ నియంత్రణ కార్యక్రమం అమలుకు కొంత దాక్షిణ్య వహించాల్సి వుంటుందని సలహా సంప్రదింపుల కమిటి పేర్కొంది.

ఈ కార్యక్రమం పురోగతిని సంవత్సరానికి ఒకసారి సమీక్షించడం జరుగుతుంది.

ఇద్దరు కానిస్టేబుల్స్‌కు జైలు శిక్ష

కర్నూలు, డిసెంబరు 15

కర్నూలుకు చెందిన సంజన్న అనే వ్యక్తిని పట్టపగలు దోచుకున్నందుకు ఇద్దరు కర్నూలు రిజర్వు కానిస్టేబుల్స్ ఎ. వీరయ్య, బి. జోసెఫులకు అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ సి. రామిరెడ్డి రెండు సంవత్సరాల కఠినశిక్ష, రు. 200 జరిమానా విధించారు. జరిమానా చెల్లించనట్లయితే మరో రెండు నెలలు శిక్ష అనుభవించాలని ఆయన తీర్పు చెప్పారు.

దేశంలో లక్ష్యాన్ని మించి నూనె వుత్పత్తి : శ్రీ మాల్యవా వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 15

అయిదవ ప్రణాళికలో 1.4 కోట్లటన్నుల నూనె ఉత్పత్తిలక్ష్యాన్ని అధిగమించిలక్షనంగా మరో 10 లక్షలటన్నులనూనెనదనరత్ ఉత్పత్తి చేస్తుందని కేంద్ర పెట్రోలియంశాఖమంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడిక్కడ చెప్పారు.

ఢిల్లీ డూర్ దర్శన్‌కు ఒక ఇంటర్వ్యూయిస్తూ నూనె ఉత్పత్తి పెంపు అవకాశాలు భాగా కనిపిస్తున్నాయని కాని నిర్దిష్ట వలిలాలు పర్యేక్షకమా చేసి పుండడం మంచిదని శ్రీ మాలవీయ చెప్పాడు. యిదే సమయంలో దేశమంతటా నూనె అన్వేషణ కార్యక్రమాలను ఉధృతం చేయడం జరుగుతుందని ఆయన చెప్పాడు.

ప్రస్తుతం దేశం 81 లక్షల టన్నుల నూనెను ఉత్పత్తి చేస్తోంది.

అయిదవ ప్రణాళికాంతానికి బాంబేహై, యితర నూనె బావులనుండి వుత్పత్తి 1.1 కోట్ల టన్నులనుమించి వుంటుందని అంచనా వున్నామని, అస్సాం నుండి మరో 30 లక్షల టన్నుల నూనె మొత్తం కలిసి 1.5 కోట్ల టన్నుల నూనె ఉత్పత్తి జరగనున్నదని భావిస్తున్నట్లు శ్రీ మాలవీయ చెప్పాడు.

ఉత్తర ప్రదేశ్, అస్సాం, పశ్చిమ బెంగాల్‌లో నూనె అన్వేషణను ఉధృతం చేయడం జరుగుతుందని అండమాన్‌లో కూడా త్వరలో సర్వే చేపడతామని ఆయన అన్నాడు. అస్సాం, నాగాలాండ్‌లో చిన్న చిన్న నూనె వనరులు కనుగొనబడుతున్నాయని ఆయన చెప్పాడు.

నూనె వెలికితీతకు విదేశీ సంస్థలతో కాంట్రాక్టులకు సంబంధించి అడుగగా వారి తెప్పుడూ స్వాగతం పలుకుతూ వున్నాడు.

ఒపెక్ దేశాలు నూనె ధరలను పెంచే అవకాశాలను గురించి ప్రశ్నించగా, నూనె ధరలను పెగిచేందుకు లేదా తగ్గించేందుకు ఆ దేశాలకు పూర్తి హక్కు వుందని శ్రీ మాలవీయ చెప్పాడు.

విదేశాలలో నూనె వెలికితీతకు నూనె సహజ వాయువుల కమిషన్ సిద్ధమవుతోంది. ఇరాన్, ఇరాక్ ఆరోపాయిపుడికి ఒప్పందాలు జరిగాయి. రుమేనియాతో సంయుక్త పరిశ్రమలకు ప్రతిపాదనలను ప్రస్తుతం పరిశీలించడం జరుగుతోంది, అని శ్రీ మాలవీయ చెప్పాడు.

భారత్ - జపాన్‌ల ఒప్పందం
రుణాల చెల్లింపు వాయిదాపై

న్యూఢిల్లీ, నవంబరు 15

1976 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రుణాల చెల్లింపు వాయిదా ఒప్పందంపై జపాన్ ని భారత రాయబారి, జపాన్ ఎక్స్‌పోర్టు బ్యాంకు అధ్యక్షులు నేడు టోకియోలో సంతకాలు చేశారని నేడిక్కడ పిడుదలచేసిన అధికార ప్రకటన తెలిపింది.

రుణాల చెల్లింపుపై వాయిదా సహాయం రు. 40 కోట్ల మేరకు ఉంటుంది.

ఈ మొత్తాన్ని 70 సంవత్సరాల గ్రేస్ పీరియడ్ అనంతరం 20 సంవత్సరాల కాలంలో తరిగి చెల్లించాల్సి వుంటుంది. వార్షిక వడ్డీ 2.5 శాతం.

బిడ్డలను రక్షించబోయి తల్లి మృతి

లుధియానా, డిసెంబరు 15

ఇక్కడుకు సమీపంలోని కాలువవద్ద ఒక బావిలో పడిన ఇద్దరు చిన్నారులను రక్షించబోయి వారితల్లి లక్ష్మి (30) మరణించింది.

లక్ష్మి ఒక పొలంలో పని చేస్తుండగా కుమార్తెలు యిద్దరు ప్రమాదవశాత్తు బావిలోపడ్డారని, వారిని కాపాడేందుకు బావిలో దుమికిన లక్ష్మి కుమార్తెలతోపాటు మరణించిందని పోలీసులు చెప్పారు.

ముగ్గురు మృతదేహాలను వెలికితీసి పోలీసులు పోస్టుమార్టం చేస్తున్నారు.

వయస్సు రానిదే మీ అమ్మాయి పెళ్లి బాధ్యతలు మోయకలదా ?

తల్లితండ్రులకు తమ పిల్లలకి పెళ్ళి చేయాలన్న ఆత్రుత సహజం. కాని పద్దెనిమిదేళ్ళ వయస్సయినా రాకుండా వసి పిల్ల సంసార బాధ్యతలు మోయగలదా ?

పెళ్ళికి తొందర పడకండి. చదువుకో నివ్వండి. ఉపయోగించే పనులు నేర్చుకోనివ్వండి. అప్పుడే ఈ నాటి స్త్రీలు వైవాహిక జీవితపు బాధ్యతలు అర్థం చేసుకో కల్గుతారు. అంతదాకా అమ్మాయి పెళ్ళి తలపెట్టడం మంచిది కాదు.

రేపు మీ పిల్లల హాయికోసం నేడే వెయ్యండి పునాదులు

davp 76/587

చేనేతరంగంలో కంట్రోలు వస్త్రాల వుత్పత్తి : దక్షిణాది రాష్ట్రాల మహాసభ నిఫార్సు

బెంగుళూరు, డిసెంబరు 15

కంట్రోలు వస్త్రాల వుత్పత్తి చేనేత రంగానికి అవ్వగించాలని నిన్న యిక్కడ జరిగిన దక్షిణాది రాష్ట్రాల చేనేత మంత్రుల మహాసభ కేంద్ర ప్రభుత్వానికి నిఫార్సు చేసింది.

మహాసభ నిర్ణయాలను కర్నాటక నిన్న తరహా పరిశ్రమల మంత్రి శ్రీ యం. వీరప్పమోయీ నేడు పత్రికలవారికి వివరిస్తూ తమకు అప్పగించిన కంట్రోలు వస్త్రాల వుత్పత్తి కోటాను పూర్తి చేయడంలో మిల్లులు విఫలమయ్యాయని ఆయన చెప్పారు.

42 వేల చేళ్ళ కంట్రోలు వస్త్రాలను ఉత్పత్తి చేయాల్సి వుండగా మిలలు ప్రస్తుతం 8 వేల చేళ్ళ కంట్రోలు వస్త్రాలను మాత్రమే ఉత్పత్తి చేస్తున్నాయని ఆయన చెప్పారు.

చేనేత రంగంలో కంట్రోలు వస్త్రాల ఉత్పత్తిని రాష్ట్ర ప్రభుత్వాలను తన ఏజెంట్లుగా నియమించాలని కూడా మహాసభ కేంద్రానికి సూచించిందని ఆయన చెప్పారు.

చేనేత రంగంలో కంట్రోలు వస్త్రాల ఉత్పత్తిలో 50 శాతాన్ని చేపట్టేందుకు దక్షిణాది రాష్ట్రాల మంత్రులు అంగీకరించాలని ఆయన చెప్పారు.

ఉన్ని పరీక్షా బోర్డు

పట్టు పరిశ్రమను వలెనే ఉన్ని పరిశ్రమకు కూడ జాతీయ స్థాయిలో ఒక సలహాబోర్డును ఏర్పాటుచేయాలని మహాసభనిఫార్సు చేసింది. ఉన్ని పరిశ్రమను కూడా చేనేత రంగంలోకి తేవాలన్న అభిప్రాయాన్ని మహాసభ వ్యక్తం చేసింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దక్షిణాది రాష్ట్రాలలో ప్రతిష్టాత్మకమైన కేంద్రం అధ్వర్యాన ఉన్ని చేనేత అభివృద్ధి ప్రాజెక్టుకు కేంద్రం అమోదం అభించాలని కూడా మహాసభ కోరిందని ఆయన చెప్పారు.

చేనేత కార్పొరేషన్లు, చేనేత సహకార సంఘాలు వుత్పత్తిచేసినవస్త్రాలు అమ్ముడు పోక పోవడం వల్ల వచ్చిన నష్టాన్ని భర్తీ చేసేందుకు దుణం, గ్రాంటు రూపంలో దక్షిణాది రాష్ట్రాలకు అదనంగా రు 6కోట్ల ఆర్థిక సహాయాన్నందించాలని మహాసభ కేంద్రాన్ని కోరింది.

అంధ్ర సర్కిల్‌లో 14 వేలపోస్టాఫీసులు

హైదరాబాదు డిసెంబరు 15

దేశంలోని అన్ని పోస్టల్ సర్కిల్స్ కంటే అంధ్ర సర్కిల్ పెద్దదని, ఇందులో 14 వేల పోస్టాఫీసు లున్నాయి

ఇక్కడ వెంగళరావునగర్ పోస్టాఫీసుకు ప్రారంభోత్సవం చేస్తూ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ పి యస్. రామనాథారి నేడు చెప్పారు.

శ్రీ రామనాథారి ప్రసంగిస్తూ, ఆత్మయిక పరిస్థితి ప్రవేశ పెట్టిన అనంతరం జంట నగరాలలో 50వేల పోస్టాఫీసులతో సహా మొత్తం 40 పోస్టాఫీసులు ప్రారంభించామన్నారు. మొత్తం 245 పోస్టాఫీసులున్నాయి. దేశంలో యిది ఐదవ పెద్ద సర్కిల్ అన్నారు.

కలకత్తాలో 600, బొంబాయిలో 500, ఢిల్లీలో 400, మద్రాసులో 326 పోస్టాఫీసులున్నాయని చెప్పారు.

పోస్టాఫీసుల కొరకు భవనాలు నిర్మించి పోస్టల్‌శాఖకు అప్పగించడం లేదా భవనాల నిర్మాణానికి స్థలాలు కేటాయించడం గాని చేస్తామని, రాష్ట్ర గృహనిర్మాణ బోర్డు చైర్మన్ శ్రీ అంజాద్ అలీఖాన్ చెప్పిన విషయంపై శ్రీ రామనాథారి హర్షం ప్రకటించారు.

పోస్టల్ సర్వీసెస్ డైరెక్టర్ శ్రీ వి నెదులు ప్రసంగిస్తూ కొన్ని ప్రాంతాల్లో పోస్టాఫీసులు నెలకొల్పడానికి భవనాలు లేవని, సంతోష్ నగర్‌లో ఒక భవనం ఏర్పాటు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

అత్యయిక పరిస్థితి ప్రవేశపెట్టిన తరువాత 50 నూతన పోస్టాఫీసులు నెలకొల్పినందుకు ఆ శాఖను శ్రీ అంజాద్ అలీఖాన్ అభినందించారు.

ప్రజలకు పోస్టల్ సౌకర్యాలు అవసరమైనవని, వాటిని త్వరితంగా పెంచాలని చెప్పారు. (వి. వి.)

రాష్ట్రపతి దంపతులతో సోవియట్ డిప్యూటీ రక్షణ మంత్రి ఎస్. గోర్షికోవ్, ఆయన సతీమణి.

నూనె ధర పెంపు పై ఒపెక్ దేశాల విశ్వాసం

దోహా, (కతార్) డిసెంబరు 15

నూనె ధరలను అరు నెలరోజులు స్తంభింపజేయాలని సౌదీ అరేబియా అకాంక్షను ప్రకటించినప్పటికీ, నూతన సంవత్సరంలో ధరలు పెంచటానికి అంగీకరించగలమని ఒపెక్ నూనె మంత్రులు నేడిక్కడవర్గాలు ప్రారంభించిన తర్వాత ప్రకటించారు.

పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ (ఒపెక్) మొదటి సమావేశం అనంతరం లిబియా, వెనిజులా, ఇరాక్ నూనె మంత్రులు మాట్లాడారు. నూనెధర పెరగగలదన్నారు.

కొత్త ధరలను తట్టుకునే కొరకు వర్తమాన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఇంకా కోలుకోలేదని, సౌదీ అరేబియామంత్రి డాకియామానీ గతరాత్రి ఇతర మంత్రులకు చెప్పారు. 15 నెలల క్రితం ఒపెక్ నిర్ణయించిన స్థాయిలో ధరలు అలాగే ఉండాలన్నారు.

యామానీ వ్యాఖ్యలు విని ఆశ్చర్య పోయామనీ, మొత్తంమీద ఇలాంటి ప్రకటనలకు అలవాటు ఎద్దామని లిబియా మంత్రి అడెన్ మబరోక్ అన్నారు.

కనీసం ద్రవ్యోల్బణం పెరుగుదల రేటు స్థాయిలో ధరల పెంపును ఒపెక్‌లో అత్యధిక దేశాలు అంగీకరిస్తాయని ఇరాక్ మంత్రి అబ్దుల్ కరీమ్ అన్నారు.

1975 అక్టోబర్‌లో నూనె ధరలు 10 శాతం పెరిగిన తర్వాత ఒపెక్ దేశాలు 26.9 శాతం కొనుగోలు శక్తిని కోల్పోయాయని నిన్న ఒక మంత్రి ఇచ్చిన నివేదికను దృష్టిలో పెట్టుకుని ఆయన పై విషయం చెప్పారు.

ఇండొనేషియాలో గత మే నెలలో జరిగిన ఒపెక్ సమావేశంలో నూనె ధరలు పెంచడానికి మెజారిటీ దేశాలు యత్నించగా సౌదీ అరేబియా అడ్డు పడింది.

అయితే ఈసారి సౌదీ అరేబియా అంతగా మంకుపట్టు పట్టడంలేదు. తమ వైఖరిలో మార్పులు చేయడానికి సిద్ధమేనని యామానీ తెలిపారు.

నూనెకు అధికారికమైన ధరకు మించి స్వేచ్ఛా మార్కెట్‌లో 6 శాతం అదనంగా అక్రమ పెంపుదల జరిగిందనీ, కనీసం దీనిని అరికట్టాలని వెనిజులా మంత్రి లెఅంజలా లెంటిన్ హెచ్చరించారు. చెప్పారు. ప్రస్తుతం ధర పెంపు ఎంత లేదన్నా ఇదారు శాతం జరగాలన్నారు.

ఒపెక్ సభ్యుడు కాకపోయినా అమెరికా అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ ఇరాన్ షా ప్రారంభించారు. కొనుగోలు శక్తిలో నష్టాన్ని పూడ్చుకునేందుకు ధర పెంచాలన్నారు. వర్తమాన దేశాలకు నూనె ఎగుమతిదార్లు సాయం కొనసాగించేందుకు ఈ పెంపు దోహదం చేయాలన్నారు.

సభ్యులు కోరుకున్న ఎక్కువ పెంపు, తక్కువ పెంపులకు మధ్యే మార్గంగా ఉండే రీతిలో తాము యత్నిస్తామని ఇరాన్ ప్రతినిధి జమేషిద్ అమోజెగర్ అన్నారు. ఇరాన్ పై ఇరు సమావేశంలో కీలకమైనది కాగలదు.

అందంగా రాజమండ్రి పట్టణ అభివృద్ధి రోడ్లవెడల్పు కార్యక్రమం

రాజమండ్రి, డిసెంబరు 15

రాజమండ్రి పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా మెయిన్ రోడ్డును వెడల్పు చేయటాన్ని ప్రారంభించారు.

కోటగుమ్మం ప్రాంతంలో రోడ్డుకి ఇరువైపులవున్న భవనాలను దుకాణాలను రోడ్డు వెడల్పు చేసేందుకు తొలగించడమైనది. రోడ్డును వెడల్పు చేసే కార్యక్రమం ఇన్నిస్ పేటలోని యస్. బి. సి. భవనంవరకు సాగుతుంది.

మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ సుబ్బారావు, ఇంజనీర్ శ్రీ జి. వి. నారాయణరావు, టి.పి.ఓ. శ్రీ జనపేశ్వరరావులు కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

మున్సిపల్ అధికారులు హెచ్చరికలతో కొందరు తమ భవనాలను తమ దుకాణాలను తామే ఎడగొట్టుకోవటం ప్రారంభించారు. ప్రస్తుతం మెయిన్‌రోడ్డులో ట్రాఫిక్‌ను బంద్ చేశారు.

మెయిన్ రోడ్డును ప్రస్తుతమున్న 25 అడుగులనుండి 40 అడుగుల వరకు కొన్ని చోట్ల 60 అడుగుల వరకు, వెడల్పు చేయటం జరుగుతుందని, యీ ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్దటం జరుగుతుందని కమిషనర్ శ్రీ ఎ. సుబ్బారావు తెలియచేశారు.

పట్టణాభివృద్ధి పథకాలను శ్రీ సుబ్బారావు వివరిస్తూ సంక్రాంతి నాటికి ఇంతవరకూ నీరు సప్లయిచేసే ప్రాంతాల్లో 8 లక్షల రూపాయల ఖర్చుతో చేపట్టబడిన పథకంద్వారా నీరు సప్లయి చేయబడు తున్నారు. 3 వ వార్డు పుష్కరాల పేటలో 6 బోరింగు బావులు ఏర్పాటు చేయబడతాయని అవసరమైతే మరో అరు బావులు ఏర్పాటు చేస్తామనికూడా చెప్పారు.

కాంపేట మార్కెట్‌రోడ్డు పై జంక్షన్ దాక 40అంతి 80 అడుగుల రోడ్డు వెడల్పు చేయడం జరుగుతుంది. ఇన్నిస్ పేటలో పార్కింగ్ సెంటర్ ఏర్పాటు చేయటం జరుగుతుంది. కంబాల చెరువుపూర్తిగా కప్పివేసి లారీఛార్జీస్తాండు, అటో మొబైల్ వర్కర్సు పాలెము, పెట్రోలియంపంపులో సహా లారీలు ఎగుమతి దిగుమతి కేంద్రంగా నిర్మించడం జరుగుతుందన్నారు. లారీ డ్రైవర్ల సౌకర్యార్థం ఒక షెడ్డు నిర్మాణం కూడా జరుగుతుంది.

కూరగాయల మార్కెట్టుని పాత అసుపత్రిలోకి మార్చడం జరుగుతుంది. మున్సిపల్ వారి సహకారంతో కళ్యాణ మండపం నిర్మాణం జరుగుతుంది. ఇంకా వివిధ పథకాల కార్యక్రమాలను వివరించారు. (వి. వి.)

తుపానుకు గురయిన టీచర్లకు సాయం

నెల్లూరు, డిసెంబరు 15

తుపాన్ బాధితులకు గురయిన ప్రాంతాల ఉపాధ్యాయులకు రెండు నెలల వేతనాన్ని పి. యస్. నుండి అడ్వాన్సుగా యివ్వాలని నెల్లూరుజిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది.

ఈనెల 5 వ తేదీన శ్రీ పెంచలయ్య అధ్యక్షతన జరిగిన యీ సమావేశంలో కావలి, కోవూరు, అత్మకూరు, పొదలకూరు తదితర ప్రాంతాల సభ్యులు పాల్గొన్నారు.

కావలి సమితి గన్నవరంకుంట గ్రామంలో శ్రీ యం. రామమూర్తి అనే ఉపాధ్యాయుడు గాలివానవల్ల కూలిపోయిన బ్యారన్ లో చిక్కుకుని మరణించటం పట్ల సమావేశం సంతాపాన్ని ప్రకటించింది. ఆయన కుటుంబానికి ప్రభుత్వం తగిన సహాయం చేయాలని కోరింది.

పాఠశాలల పని దినాలు, గంటలు తగ్గించారని, కంపల్సరీ డిపాజిట్ పథకం క్రింద వసూలు చేసిన మొత్తంలో మొదటి వాయిదాను వెంటనే చెల్లించాలని కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

కుటుంబనియంత్రణకు అడ్వాన్సుఇంక్రిమెంట్లు పొందిన తొలి ఉద్యోగి

విజయవాడ, డిసెంబరు 15

వైరెక్టరేట్ ఆపరేషన్ చేయించుకున్నందుకు రెండు ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు పొందిన మొదటి స్థానిక రాష్ట్ర సమాచార కేంద్రంలోని అటెండర్ శ్రీ సాహికాహుస్సేన్‌కు దక్కింది.

కుటుంబ నియంత్రణను ప్రభుత్వోద్యోగులలో అమలు చేసేందుకు ఇటీవల అనేక ప్రోత్సాహకాలను ప్రభుత్వం ప్రకటించిన విషయం విదితమే.

విజయవాడ మునిసిపాలిటీ నిర్వహించిన శిబిరంలో హుసేన్ ఆపరేషన్ చేయించుకున్నాడు. దీనికి రెండు అడ్వాన్సు ఇంక్రిమెంట్లతో హుసేన్ సెట్టిన బిల్లు విజయవాడ తాలూకాలో మొట్టమొదటిదని సబ్ ట్రజరీ అధికారి శ్రీ డి. నారాయణరావు చెప్పారు.

కుటుంబనియంత్రణను నిర్బంధం చేసే ప్రతిపాదనలేదు

కేంద్రమంత్రి శ్రీ కరణ్‌సింగ్ స్పష్టీకరణ

బెంగుళూరు, డిసెంబరు 15

కుటుంబనియంత్రణను నిర్బంధం చేయాలన్న ప్రతిపాదన ఏదీలేదని కేంద్ర ఆరోగ్య కుటుంబ నియంత్రణ శాఖమంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ నేడిక్కడ స్పష్టం చేశారు.

సామాజిక ఆర్థిక మార్పుల సంస్థలో జాతీయ జనభా విధానంపై ప్రసంగిస్తూ దేశంలో ఎక్కడా నిర్బంధంగా స్టెరిలైజేషన్లు చేయలేదని ఆయన చెప్పారు

అయితే కుటుంబ నియంత్రణను నిర్బంధం చేయాలని కోరుకుంటే రాష్ట్ర ప్రభుత్వాలకు అందుకు స్వేచ్ఛ వుందని ఈ విషయంలో నాలుగు రాష్ట్ర ప్రభుత్వాల నుండి కేంద్రానికి సూచనలు వచ్చాయని, కాని వీటికి కేంద్రం యింతవరకూ తన అమోదాన్నివ్వలేదని, వాటిని జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని డాక్టర్ కరణ్‌సింగ్ చెప్పారు.

కుటుంబనియంత్రణ కార్యక్రమాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, అసుదూహించిన దానికంటే ఎక్కువగా ప్రజల నుండి అమోదం వ్యక్తమయిందని ఆయన చెప్పారు.

ఈ సంవత్సరం 43 లక్షల స్టెరిలైజేషన్లు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటికే 60 లక్షల స్టెరిలైజేషన్లు జరిగాయని ప్రజల అమోదం లేకుండా యిది సాధ్యమయి వుండేదికాదని ఆయన చెప్పారు.

జనాభా పెరుగుదలను అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యలను వివరిస్తూ కుటుంబనియంత్రణ గ్రామీణప్రాంతాలలో బహుళ ప్రచారం పొందేలా చూసే వుద్దేశ్యంతో ప్రచార సాధనాల ఉద్యమాన్ని పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు ఆయనచెప్పారు.

జనాభా పిలువలను తెలిపే నమూనా పాఠ్యగ్రంథాలను జాతీయ విద్యా పరిశోధన శిక్షణా మండలి రూపొందించిందని, జనాభా సమస్య గురించి యువతరంలో ప్రచారం చేయడానికి యిది వుపయోగపడగలదని శ్రీకరణ్‌సింగ్ అన్నారు.

జనాభా సమస్య ఒక జాతీయ సమస్య. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ మాత్రమే ఈ సమస్యను పరిష్కరించలేదు. అందువల్ల కుటుంబ నియంత్రణను విజయవంతం చేయడానికి అంతరమంత్రులను, స్వచ్ఛంద సేవా సంస్థలను, రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం భాగస్వాములను చేస్తోందని మంత్రి వివరించారు.

జనాభా పెరుగుదలవల్ల దేశ అభివృద్ధి కార్యక్రమాలకు అవరోధాలు కలుగవచ్చని అందువల్ల యీ పరిస్థితిని గుర్తించి అన్ని స్థాయిలలో సంప్రదింపులు జరిపిన అనంతరమే కేంద్ర ప్రభుత్వం జాతీయ జనాభా విధానాన్ని రూపొందించిందని ఆయన చెప్పారు

మధ్యే మార్గం బ్రహ్మచర్యం

జనాభా పెరుగుదలను నిరోధించేందుకు కొందరుంటే ప్రజలు బ్రహ్మచారులుగా వుంటే నాకేమీ అభ్యంతరం లేదని కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ కరణ్‌సింగ్ చెప్పారు.

కుటుంబ నియంత్రణ పద్ధతులలో ఒక భాగంగా బ్రహ్మచారులుగా వుండటానికి ఎందుకు ప్రోత్సహించరుగూడదని కొందరు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి పై విషయం చెప్పారు.

రాజమండ్రి ఆసుపత్రిలో 870 ఆపరేషన్లు

రాజమండ్రి, డిసెంబరు 15

డిసెంబరు ఒకటవ తేదీనుండి నేటి వరకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో 870 సంతాన నిరోధక శస్త్రచికిత్సలు జరిగాయని ఆసుపత్రి సూపరింటెండెంటు శ్రీ వి. నాగభూషణరావు నేడు తెలియచేశారు.

ఇందులో 170 ఆపరేషన్లు ఒకే రోజు జరిగాయని తెలిపారు.

కాలానుగుణంగా అధికారుల్లో మార్పులు

శ్రీ వెంకట్రామయ్య సూచన

వరంగల్, డిసెంబర్ 15

మారుతున్న కాలానికి అనుగుణంగా అధికారులు మారాలని, నవభారత నిర్మాణంలో ప్రజలకు సేవచేసేందుకు అపూర్వ అవకాశం లభించిందనే భావనతో కృషిచేయాలని వారంగల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెంకట్రామయ్య టౌన్ హాలులో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభిస్తూ చెప్పారు.

ఈ నెల 13వ తేదీన జరిగిన ప్రారంభోత్సవ సభకు జిల్లా కలెక్టర్ శ్రీ యస్. రే అధ్యక్షత వహించారు. ప్రజల సమస్యలను అధికారులు అర్థం చేసుకోవాలని శ్రీ రే తమ అధ్యక్షోపన్యాసంలో చెప్పారు.

పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షులు ప్రొఫెసర్ పి. ఎ. జేమ్స్ ప్రసంగిస్తూ పరిపాలనకు సంబంధించి మానవతా దృష్టిని ఉపయోగించవలసిన అవసరాన్ని పరిశీలించాలన్నారు. ఇనిస్టిట్యూట్ కార్యదర్శి శ్రీ వి. భాస్కరరావు ఇనిస్టిట్యూట్ కార్యకలాపాలను వివరించారు.

పరిపాలనకు సంబంధించిన అంశాలపై చర్చ, అధ్యయనం, పరిశోధన చేపడగల మండేందుకు యీ ఇనిస్టిట్యూట్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇనిస్టిట్యూట్ ప్రధాన పోషకులుగా కలెక్టర్ శ్రీ రే, అధ్యక్షులుగా శ్రీ జేమ్స్, ఉపాధ్యక్షులుగా ప్రొఫెసర్ కె. టి రామకృష్ణ, శ్రీ కె. జయశంకర్, సహాయ కార్యదర్శిగా శ్రీ వీరభద్రయ్య, కోశాధికారిగా శ్రీ రాజేశ్వేశ్వరరావు లున్నారు.

ఎన్. సి. సి. విద్యార్థులచే జ్ఞాపకదినం

హనుమకొండ మర్కాజి హైస్కూలు ఎన్.సి.సి. విద్యార్థులు ఆఫీసరు శ్రీ కె. రాజయ్య నాయకత్వాన సమీప గ్రామమైన భీమదేవరంలో శ్రమదానం చేశారు.

100 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు. అరకిలోమీటర్ రోడ్డును మరమత్తు చేసి నభలు సినిమాల ద్వారా 20 అంశాల కార్యక్రమం పైనా, కుటుంబ నియంత్రణ పైనా ప్రచారం చేశారు గ్రామాన్ని పరిశుభ్రంకూడా చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్. ఉప సర్పంచ్. యన్.సి.సి. సిబ్బంది సహకరించారు.

అస్పృశ్యతా నివారణ దినం పాటింపు

వరంగల్ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యాన యీనెల 10వ తేదీన హనుమకొండలో అస్పృశ్యతా నివారణ దినాన్ని పాటించారు.

ఈ సందర్భంగా మాదిరెడ్డి పంట్ షెడ్యూల్డు కులాల బాలుర హాస్టల్‌లో జరిగిన సభలో అధికారులు, అనధికారులు వరంగల్ పట్టణ విద్యార్థులు పాల్గొన్నారు.

అస్పృశ్యతను నివారించవలసిన అవశ్యకతను వివరిస్తూ జిల్లా పరిషద్ మాజీచైర్మన్ శ్రీ వి. జనార్దనరెడ్డి, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షులు శ్రీ గోక రామలింగం, షెడ్యూల్డు కులాల ఆర్థిక సంస్థ డైరెక్టర్ శ్రీ జి. వెంకటస్వామి, న్యాయవాది శ్రీ టి. లక్ష్మణ్, శ్రీ సుధాకర్, శ్రీ యాదగిరి ప్రసంగించారు.

శ్రీ నారాయణరెడ్డి వందన సమర్పణం చేశారు.

రాజీనామా

యం.సి.సి - నార్త్ జోన్ పోటీల్లో

జలంధర్, డిసెంబర్ 4

యం.సి.సి-నార్త్‌జోన్‌ల మధ్య యిక్కడ జరుగుతున్న మూడురోజుల క్రికెట్ పోటీ నేడు డ్రాగా ముగిసింది.

స్కోరు వివరాలు:

యం. సి. సి మొదటి ఇన్నింగ్సు 6 వికెట్లకు 389 డిక్లేర్. రెండవ ఇన్నింగ్సు 5 వికెట్లకు 161 డిక్లేర్. నార్త్ జోన్: మొదటి ఇన్నింగ్సు 8 వికెట్లకు 240 డిక్లేర్ 3 వికెట్లకు 146 పరుగులు.

కేరళపై కర్నాటక విజయం

కోజికోడ్, డిసెంబరు 14

కర్నాటక - కేరళ జట్ల మధ్య యిక్కడి జరుగుతున్న రంజీట్రోఫీ క్రికెట్ పోటీలో నేడు చివరి రోజున లంచ్ విరామ సమయానికి ముందు కర్నాటక జట్టు కేరళను 202 పరుగుల లేడతో ఓడించింది.

కర్నాటక మొదటి ఇన్నింగ్సులో 277 పరుగులు, రెండవ ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది.

కేరళ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 155 పరుగులు, రెండవ ఇన్నింగ్స్‌లో 125పరుగులు చేసింది.

భారత మహిళా క్రికెట్ జట్టుకు తొలి విజయం

అక్లాండ్, డిసెంబరు 15

న్యూజిలాండ్‌లో పర్యటిస్తున్న భారత మహిళా క్రికెట్ జట్టు - నార్త్ మైదానంలో నేడిక్కడ జరిగిన 60 ఓవర్ల క్రికెట్ పోటీలో భారత జట్టు 11 పరుగుల లేడతో గెలుపొందింది.

భారత్ జట్టు వికెట్‌కీపర్ పోడియ భావిలిక ఆటలో ముందు పక్షురెండు ఓడిపోయాయి పై కెనకిపాడా కొంచెం చిట్టింది. ఆమెను వెంటనే అక్లాండ్ ఆస్పత్రికి తీసుకెళ్ళారు.

రంజీ పోటీ డ్రా

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

ఉత్తర ప్రదేశ్ - రైల్వేస్ జట్ల మధ్య యిక్కడి జరుగుతున్న రంజీట్రోఫీ క్రికెట్ పోటీ నేడు డ్రాగా ముగిసింది.

అర్థికకార్యక్రమం సక్రమ అమలు

పరంగల్‌జిల్లా స్వాతంత్ర్య యోధుల మహాసభ విజ్ఞప్తి

జనగామ, డిసెంబరు 15

అరు మాసాల్లోపు జైలు జీవితం వారంటు వున్న వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ ఇవ్వాలని, 20 అంశాల అర్థికకార్యక్రమాన్ని సక్రమంగా అమలు జరిగేటట్లు చూడాలని, పెండింగులోవున్న పెన్షన్ కేసులను సత్వరం పరిష్కరించాలని, సమగ్ర పోడంపాడు ప్రాజెక్టును చేపట్టాలని, స్వాతంత్ర్యసమరయోధులకుగా సనసభ్యులకిచ్చే సౌకర్యాలను కలిగించాలని కోరుతూ ఈనెల 5 వ తేదీన జరిగిన వరంగల్‌జిల్లా స్వాతంత్ర్య సమయోధుల మహాసభలో తీర్మానించారు.

మహాసభ జనగాం మునిసిపల్ డాక్ భవనంలో 5 వ తేదీ ఉదయం 5 గంటలకు ప్రారంభమైంది. జిల్లాస్వాతంత్ర్యం యోధుల అధ్యక్షులు శ్రీ వి. రంగనాయకులు అధ్యక్షత వహించారు.

ప్రముఖ స్వాతంత్ర్య యోధులు, తెలంగాణా ఉద్యమ నిర్మాత శ్రీ రావి నారాయణ రెడ్డి సభను ప్రారంభించారు.

జిల్లా ఉద్యమ చరిత్రకు సంబంధించిన సావనీర్‌ను శ్రీ హయగ్రీవాచారి ఆవిష్కరించారు.

ప్రముఖ స్వాతంత్ర్య యోధులు శ్రీ తిరుమలరావు (రాష్ట్ర సంఘ కన్వీనర్), శ్రీ కోడాడ నారాయణరావు, శ్రీ కాళోజి, శ్రీ కాసాని నారాయణ (ఎం. ఎల్. ఎ) గృహ నిర్మాణ శాఖమంత్రి శ్రీ వి. ధర్మారెడ్డి తదితరు ప్రముఖులు పాల్గొన్నారు.

ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ చేకవరపు విశ్వనాథం అధ్యక్షతన రాత్రిజరిగిన సభ జరిగింది.

తెలంగాణా ఉద్యమ చరిత్రను శ్రీ రావి నారాయణరెడ్డి వివరించారు.

శ్రీయుతులు తిరుమలరావు, కోడాడ, నారాయణరావు, హయగ్రీవాచారి, వి. ధర్మారెడ్డి తదితరులు ఉపన్యసించారు. 10 మంది స్వాతంత్ర్యయోధులను శాలువలతో సన్మానించారు. రాజారాం దళం బుర్రకథ చెప్పారు. ఆహ్వాన సంఘ కార్యదర్శులు శ్రీ నీలపు ఎర్రయ్య, జి. మోహనరెడ్డిలు కార్యక్రమాన్ని నిర్వహించారు. సభకు ప్రతినిధులు 500 మంది, ఇతరులు 500 మంది హాజరయ్యారు. (వి. వి.)

అన్నిరంగాల కార్మికులకు పి. ఎఫ్. సౌకర్యం : అంజయ్య వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 15

వ్యవసాయ కార్మికులలో సహా కార్మికులలో అన్ని తరగతులవారికి ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య చెప్పారు.

కార్మిక చట్టాల పత్యర్థ అమలు, కార్మిక శాఖ విస్తరణ సమస్యపరిశీలనకు ఉపసంఘం సమావేశంలో అయన చెప్పారు.

కార్మిక చట్టాల పత్యర్థ అమలు, కార్మిక శాఖ విస్తరణ సమస్యపరిశీలనకు ఉపసంఘం సమావేశంలో అయన చెప్పారు.

రైతులకు స్వేచ్ఛగా ప్రత్తి అమ్ముకొనే అవకాశం

శ్రీ చేబ్రోలు హనుమయ్య ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, డిసెంబరు 15

రైతులు ఈ సంవత్సరానికి ప్రత్తిని మార్కెట్ యార్డులలోనే కాక ఇతర ప్రాంతాలలో అమ్ముకొనుటకుఅవకాశం కలిగించుట పట్ల ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అంగీకరించారని రాష్ట్రశాఖ హస్తకళలు శ్రీ చేబ్రోలు హనుమయ్య నిన్నసుంబూరులో పాత్రికేయులకు తెలియ చేశారు.

రాయి, కేంద్రమంత్రి శ్రీ కొత్తపల్లి రామయ్య రైతులు, దుర్బరపరిస్థితులను ముఖ్యమంత్రికి వివరించిన మీదట అంగీకరించారని, త్వరలోనే అధికారులు పత్రికల వెలువడ గలవని శ్రీ హనుమయ్య వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావులకు యిటీవల కతక త్రాలోసిపాలీమాల్ ఆంధ్రసంఘం సన్మానంజరిపినప్పటిచిత్రం.

శాంతిమండలంగా హిందూమహా సముద్రం

'న్యూ టైమ్స్' స్పష్టీకరణ

మాస్కో, డిసెంబరు 16

హిందూమహాసముద్రంలో తమ కేలాంటి సైనిక స్థావరాలు లేవని ఇకముందు అక్కడి సైనిక స్థావరాలు నిర్మించే ఉద్దేశం కూడా తమకు లేదని సోవియట్ యూనియన్ మరోసారి స్పష్టీకరించింది.

హిందూమహాసముద్రం శాంతిమండలంగా ప్రకటింపబడాలన్నదే తమ వాంఛ అని "న్యూటైమ్స్" వార పత్రిక తెలిపింది.

హిందూ మహాసముద్రాన్ని శాంతిమండలంగా ప్రకటించాలన్న తీరప్రాంత దేశాల తీర్మానమును సోవియట్ యూనియన్ ఎల్లప్పుడూ బలపరుస్తున్నదని ఆ పత్రిక స్పష్టీకరించింది.

దూరప్రాచ్య దేవులకూ, నల్లసముద్ర దేవులకూ హిందూమహాసముద్రం సంచార మార్గంగా వున్న దృష్ట్యా అది శాంతిమండలంగా ప్రకటింపబడడం తమ ప్రయోజనాలకు కూడా అనుగుణ్యమేనని ఆ పత్రిక స్పష్టీకరించింది.

హిందూ మహాసముద్రంలో సోవియట్ యూనియన్ విహార స్థావరాలు నెలకొల్పనోతున్నదంటూ వచ్చిన దేశాలు చెపుతున్న కల్పనల్ని కబుర్లను అది నిర్వ్యంజ్యంగా ఖండించింది.

దాక్కో, సోవియట్‌ల మధ్య క్రమేణా పెరుగుతున్న వాణిజ్య, ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల దృష్ట్యా కూడా హిందూ మహాసముద్రం శాంతిమండలంగా వుండటం అవసరమని ఆ పత్రిక ఉద్ఘాటించింది.

ముస్లిం మహాసభ నిర్వహణ ఖర్చులు

విమర్శకు శ్రీ అనీఫ్ పాషా సమాధానం

హైద్రాబాద్, డిసెంబరు 15

6 వ అఖిలభారత ముస్లిం విద్యామహాసభ లక్ష్యాన్ని కొన్నివర్గాలు దెబ్బ తీయడానికై చేసిన ప్రయత్నాలపట్ల మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులు, వ్యాయశాఖ మంత్రి అనీఫ్‌పాషా నిన్న ఎద్దిగ్రీంతనెల్లడించారు.

ఎగ్జిబిషన్ కమిటీ కార్యదర్శి ఏర్పాటు చేసిన ఇష్టాగోష్ఠి సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాసభకు మీడియా ద్వారా దాదాపు రు. 2 లక్షలు వసూలు చేసినట్లు, దాదాపు రు. 1,5,0000 ఖర్చుపెట్టినట్లు తెలిపారు. ఈ మహాసభ గత అక్టోబరు ఆఖరి వారంలో లక్కడి జరిగింది.

మహాసభ జమా ఖర్చులు లెక్కలు చేయడం జరుగుతున్నదని. లెక్కలు చేయడం, ఆడిటింగ్ పూర్తి అయినతరువాత ప్రకటించ దలచాయని తెల్పారు. అయితే నిర్వహణలో కొన్ని లోపాలుండ వచ్చునని, పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించినప్పుడు అల్లాంటి లోపాలు ఏర్పడకుండ జాగ్రత్త పడవలసిన అవసరం వుందని ఆయన అన్నారు.

కర్నాటకలో 4.5 లక్షలమంది నిరుద్యోగులు

బెంగుళూరు, డిసెంబరు 15

కర్నాటక రాష్ట్రంలో 4.5 లక్షలమంది ఉద్యోగాలకై ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలలో రిజిస్టర్ చేయించుకొని వున్నారని ఎంప్లాయిమెంట్ అండ్ ట్రయినింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. బొర్రైరాజు తెలియచేశారు.

రాష్ట్ర సమాచారశాఖ కేంద్రంలో ఉపాధి అవకాశాలను గురించి సమాచారంతెల్పే విభాగానికి ఆయన ప్రారంభోత్సవంచేస్తూ రాష్ట్రంలో అభివృద్ధికి ఉద్యోగావకాశాలను గురించి బాలబాలికలకు తెలియచెప్పాల్సిన అవసరం మెండుగా వుందని అన్నారు.

ఎస్.ఎస్.ఎల్.సి. స్థాయి విద్య అనంతరం విద్యార్థులు ఉద్యోగాల్లో చేరుటకు అవసరమైన సమాచారాన్ని అందచేయుటకు ఏర్పాట్లు సు చేయవలసిందిగా విద్యాశాఖ డైరెక్టర్ తాను కోరినట్లు ఆయన తెలియ చేశారు.

సభకు అధ్యక్షత వహించిన కర్ణాటక పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి శ్రీ అబ్బిసూర్ అగర్వాల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు, ప్రత్యేకించి బలహీన వర్గాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన సమాచారం అభ్యమయ్యే దట్లు చూడాలని కోరారు.

భారత్ తీరప్రాంతంలో చేపల అన్వేషణ

శ్రీ పాయ్ సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 15

భారత్‌లో తీరప్రాంత చేపల అన్వేషణ కొరకు ఫారిన్, పోలెండ్ సంయుక్త కార్పొరేషన్‌ను నెలకొల్పాలని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ నేడు సూచించారు.

పారిశ్రామిక, వాణిజ్యరంగాలలో రెండు దేశాల మధ్య సహకారానికి గల అవకాశాలపై హోలెండ్ ఉపప్రధానితో చర్చల సందర్భంగా ఆయన పై సూచన చేశారు.

అండమాన్ దీవుల పరిసర ప్రాంతాలలో చేపలు పరిపిగా అభివృద్ధిపరుస్తున్నాయని. ఈ ప్రాంతంలోగల మత్స్య వనరులనుఅభివృద్ధి పరచేందుకు భారత ప్రభుత్వం అత్యంత ఆసక్తితో వుందని ఆయనన్నారు.

రు. 100 కోట్ల విలువగల మత్స్య ఉత్పత్తులు ప్రతి సంవత్సరం ఎగుమతి చేయబడుతున్నాయని. ఈ ఎగుమతులను రు. 500 కోట్లకు పెంచవచ్చునని చెప్పారు.

పరస్పర ప్రయోజనకరంగా రెండుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలఅభివృద్ధిపరచబడినందుకు ఉత్పత్తి రోడ్డాటను పెంపొందించుకోవాలన్నారు.

పోలెండ్‌నుండిసోర్ పెస్టర్‌కంట్రైన్‌లను దిగుమతి చేసుకోవటానికి సంబంధించిన ఒప్పందాన్నిప్రస్తావిస్తూ, మరో45కంటైనర్ల కొనుగోలు భారత్ అర్డర్లు యిచ్చే అవకాశాలు ముందన్నారు.

పోలెండ్‌లో పెద్దఎత్తున చేపట్టబడిన గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, బిల్డింగ్ వస్తువులను పెద్ద మొత్తంలో సరఫరా చేయగల స్థితిలో భారత్‌వున్నదనిఅయన చెప్పారు.

శ్రీ పాయ్ చేసిన సూచనలలో పోలెండ్ ఉప ప్రధాని పూర్తిగా ఏకీభవిస్తూ, తన ఎగుమతి రెండు దేశాల మధ్య సహకారాన్ని విస్తరించుకునేందుకు దోహదం చేయగలదని అన్నారు.

హిందీ వ్యాసరచన పోటీలు

అగ్రా, డిసెంబరు 15

హిందీయేతర ప్రాంతాల వారికి పూణాలోని కేంద్ర హిందీ సంస్థ అఖిల భారత స్థాయిలో హిందీ వ్యాసరచన పోటీలను నిర్వహించనున్నది.

హిందీలో బి. ఎ. డిగ్రీ లేక దానితో సమాన హోదాగల డిగ్రీ గలవారు ఈపోటీలో పాల్గొనడానికి అర్హులు.

"ప్రపంచ భాషగా హిందీకి గల పరిమితులు. అవకాశాలు" అనే అంశంపై వ్యాసరచన పోటీ జరుగుతుంది.

పోటీలలో పాల్గొన దలచినవారు ఆగస్టు 15 న లేదా లోపుగా తమ వ్యాసాలను పంపాలి. మొదటి మూడు వ్యాసాలకు వరుసగా రు. 250, రు. 200, రు. 150 లు నగదు బహుమతులు యివ్వబడతాయి.

ఇందుకు సంబంధించి వివరాలు కావలసినవారు డైరెక్టర్. కేంద్ర హిందీ సంస్థ, అగ్రా.282005 కి వ్రాసి పొందవచ్చును.

అన్ని పరిశ్రమలను జాతీయంచేయాలని కోరలేదు

శ్రీ రఘునాథరెడ్డి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 15

అన్ని పరిశ్రమలను తక్షణం జాతీయం చేయాలని గత ఆదివారం నాగపట్టణ ఒక ప్రసంగంలో తాను కోరినట్లు వచ్చిన వార్తలను కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి నిన్న ఖండించారు.

శ్రీ రఘునాథరెడ్డి తక్షణం పరిశ్రమలను జాతీయం చేయాలని కోరలేదని, ఆయన కేవలం, ప్రభుత్వరంగ పరిశ్రమల పాత్ర పెరుగుతుందని మాత్రమే చెప్పారని నెహరూ అధికార ప్రకటన పేర్కొంది.

త్వరలో ఉపాధికల్పన సొసైటీ ఏర్పాటు

మంత్రి శ్రీనారాయణస్వామి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, డిసెంబరు 16

బలహీనవర్గాలకు, శ్రీఘ్రగతి ఉపాధి కల్పనా సౌకర్యాలు కల్పించడంకొరకు సహకారసంఘాలు ఏర్పరచేందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ సొసైటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని అమ్మ పరిశ్రమల మంత్రి శ్రీ యస్. నారాయణస్వామి నేడిక్కడ వెల్లడించారు.

బషకల్‌పూలో భవానీ హోం క్రాఫ్ట్ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ సొసైటీ వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ ఆయన పై విషయం చెప్పారు.

రాష్ట్ర పరిశ్రమల డిపార్టుమెంటును ఏర్పాటు చేయబోయే సొసైటీ ఒకవిధంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు.

ఈ సొసైటీ బలహీనవర్గాలవారికి, మహిళలకు ఉపాధి సౌకర్యాలు కల్పించే పథకాలు రూపొందించడంతో పాటు తయారైన వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యాలు, ఆర్థిక వనరుల సమీకరణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందని ఆయన తెలిపారు.

బి.సి. లకు పరిశ్రమల్లో బలహీనవర్గాల అభ్యర్థులకు, మహిళలకు చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు ప్రధాన అతిథిగా ప్రసంగిస్తూ శ్రీరుకు, బలహీనవర్గాల అభ్యర్థులకు ఉపాధి సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా వున్నదన్నారు.

మురికివాడల్లో నివసించే వారికి ఇళ్లు కట్టించేందుకు బ్యాంకుల నుంచి అప్పులు పొందే పద్ధతుల గురించి రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అయన అన్నారు.

చేనేత, తాళికాలమంత్రి శ్రీ కె. వి. కేశవులు, పరిశ్రమల అదనపు డైరెక్టరు కె. సి. అస్థానా ప్రసంగించారు. అనంతరం భవానీ హోంక్రాఫ్ట్ సొసైటీ అధ్యక్షురాలు శ్రీమతి శాంతాబాయి (శాసనసభ్యురాలు) ప్రసంగిస్తూ తమ సొసైటీ 65 మంది మహిళలకు ఉపాధి సౌకర్యం కల్పించిందన్నారు.

సైనిక అకాడమీకి చిహ్నాల బహూకరణ

రాష్ట్రపతి చే

డెహ్రాడూన్, డిసెంబరు 16

ఇక్కడి భారత సైనిక అకాడమికి (బి. ఎం. ఎ.) రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ విన్న చిహ్నాలను బహూకరించారు.

అనంతరం, కమిషన్ హోదా పొందిన 434 మంది క్యాడెట్ల గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు.

స్వాతంత్ర్యానంతరం భారత సైనిక అకాడమి చిహ్నాలు స్వీకరించడం యిది రెండవసారి. 1972 డిసెంబరులో ప్రథమంగా యిలాంటి చిహ్నాలు బహూకరించబడ్డాయి.

ఈ సందర్భంగా రాష్ట్రపతి క్యాడెట్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఆ సంస్థ మహత్తర సాంప్రదాయాలను గుర్తు చేశారు. దేశసేవకు, దేశస్వాతంత్ర్యగౌరవ ప్రతిష్టల పరిరక్షణకు తమకు రాష్ట్రపురంతం కావాలని ఆయన వారికి విజ్ఞప్తి చేశారు.

ఐ. యం. ఎ. రోజుల్లో పొందిన అఫీసర్లు స్వాతంత్ర్యానికి ముందు 1 విక్టోరియా క్రాస్, ఒక జార్జిక్రాస్, స్వాతంత్ర్యానంతరం 4 పరమవీర చక్రాలతోసహా 327 అవార్డులు పొందారు.

తాను బహూకరించిన ఈ చిహ్నాలు భావి క్యాడెట్లను వృత్తిపరవర్తనలకన్న లక్ష్యాన్ని ఆయన వ్యక్తం చేశారు.

తుపానువల్ల 55 వేల చేనేత మగ్గాలకు నష్టం

సహాయ కార్యక్రమాలపై మంత్రి శ్రీ కేశవులు వివరణ

హైదరాబాదు, డిసెంబరు 16

ఇటీవల తుపానువల్ల కోస్తాజిల్లాలలో మొత్తం 55 వేల చేనేత మగ్గాలు దెబ్బతిన్నాయని రాష్ట్ర చేనేతశాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు నేడు తెలిపారు.

రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరిన రు. 42 కోట్ల సహాయం అధించినట్లయితే అందులో నుగ్గానికి రు 200 లు చొప్పున నష్టపోయిన చేనేత పనివారికి సహాయం మంజూరు చేస్తామని ఆయన ప్రకటించారు.

సచివాలయం పత్రికా గోష్ఠిలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ కేంద్రాన్ని కోరిన సహాయంలో మొత్తం రు. 1 1 కోట్లు చేనేత కార్మికులకు సహాయం చేసేందుకు వుద్దేశించామని మంత్రి అన్నారు.

తుపానులో నష్టపోయిన చేనేత పనివారి వద్ద మిగిలివున్న వస్త్రాల నిల్వలకు అధిక ప్రాధాన్యతనిచ్చి కొనుగోలు చేయవలసిందిగా ఆయా జిల్లాలలో రాష్ట్ర చేనేత సహకార సంస్థ ఏజన్సీలకు ఆదేశాలు పంపినట్లు కూడా ఆయన తెలిపారు.

తుపాను వల్ల చేనేత మగ్గాలకు, పేనే పిన్నంగావున్న వస్త్రాలకు నష్టం జరగకపోగా, నూలు రంగులు కూడా నష్టమైనాయని కార్మికులకు కొంతమేర పెట్టుబడి కూడా అందచేయడం అవసరమని అన్నారు.

గుంటూరు, ప్రకాశం, నెల్లూరు తదితర జిల్లాలలో ప్రధానంగా చేనేతకార్మికులు నష్టపోయారన్నారు.

మగ్గాలకొచ్చిన హత్తిగా నష్టం కాగా, కొన్ని పాక్షికంగా, మరికొన్నిటికి కొద్ది పాటి నష్టం వాటిల్లిందని అయనన్నారు.

నష్టపోయిన చేనేత కార్మిక కుటుంబాలకు పెట్టుబడికి ఆర్థిక సహాయం కల్పించేందుగాను ఒక్కొక్క మగ్గానికి రు 2 0 చొప్పున బ్యాంకులచే అప్పులిప్పించే ప్రయత్నం చేస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు.

దీనికి మొత్తం రు. 1.25 కోట్లు అవసరమవుతాయని ఈ విషయాన్ని అప్పుడే రిజర్వు బ్యాంకు అధికారులతో సంప్రదించగా బాగు అందుకు సంసిద్ధతను వ్యక్తం చేశారని మంత్రి అన్నారు.

అఖిల భారత తెలుగు పత్రికా పోటీలు

హైదరాబాద్, డిసెంబరు 15

భారతపత్రికా అకాడమీ తెలుగు పత్రికా సంఘము, హైదరాబాదు, వచ్చే జనవరి నెలలో మొదట, రామ్మిదటేలలో అఖిలభారతస్థాయిలో తెలుగు పత్రికా పోటీలు నిర్వహిస్తుంది.

ఏవరాలు శ్రీ వి. రమేష్, 10-2-64/7, శ్రీరామనగరకాలనీ, హుసేనీ ఆలం, హైదరాబాదు, 500028 కి వ్రాసి తెలుపుకోవచ్చు.

చేనేత వస్త్రాల విడుదలకు రు. 6 కోట్ల కేంద్ర సాయం

దక్షిణాది రాష్ట్రాల చేనేతశాఖ మంత్రుల విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, డిసెంబరు 16

దక్షిణాది రాష్ట్రాలలో పేరుకు పోయిన చేనేత వస్త్రాల నిల్వలను తక్కువ ధరలకు మార్కెట్‌లో విడుదల చేయడానికి వీలుగా మొత్తం రు. 6 కోట్ల సహాయాన్ని అందచేయాల్సిందిగా దక్షిణాది రాష్ట్రాల చేనేత శాఖ మంత్రుల సమావేశం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.

ఈ మొత్తంలో పగం గ్రాంటు రూపంలోనూ మిగతాది అప్పుగానూ యివ్వాల్సిందిగా సమావేశం కేంద్రాన్ని కోరింది. దక్షిణాది రాష్ట్రాల చేనేత మంత్రుల సభ కన్వీనర్ శ్రీ కె. వి. కేశవులు నేడిక్కడ పత్రికలవారికి చెప్పారు.

ఈనెల 14 న బెంగుళూరులో జరిగిన ఈ మహాసభకు కేరళనుండి మంత్రి శ్రీ గోవిందన్ నాయర్, ఆంధ్రప్రదేశ్ నుండి కేశవులు, కర్నాటకనుండి మంత్రి శ్రీ మైలే గౌడ మరియు గవర్నరు సలహాదారు శ్రీ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారని శ్రీ కేశవులు తెలిపారు.

పరిశోధకుల ఎగుమతి అయ్యే పర్టింగుపై ఫ్యాషన్ మారిపోవడంలో అమ్మకం కాక పోవటం, టుపాను దెబ్బ తదితర కారణాల వల్ల దక్షిణాది రాష్ట్రాలలో కోట్లాది రూపాయల విలువయిన వస్త్రాల నిల్వలు పేరుకు పోయాయని మంత్రి చెప్పారు.

కంట్రోలు వస్త్రాలులేదా జనతావస్త్రాల ఉత్పత్తి మొత్తం చేనేత పరిశ్రమకు యివ్వాలని కూడా ఈ సమావేశం కోరాయి.

ఎగుమతికి అవసరమయిన వస్త్రాలను కొన్ని మగ్గాలకు మాత్రమే పరిమితంచేయాలని, మిగతా సాధారణ నేతకార్మికులందరికి పని కల్పించడమును జనతా వస్త్రాల పథకం పరిధి పెంచవలసిందని సమావేశం అభిప్రాయపడినట్లు తెలిపారు.

చేతలో కంట్రోలు వస్త్రాల నిమిత్తం మొత్తం 42 వేల చేళ్ళ వుత్పత్తిని మల్లుకు అప్పగించడం జరిగింది. అయితే ఇప్పుడు 8 వేల చేళ్ళను మాత్రమే ఉత్పత్తి అవుతున్నది.

పోతన కవితపై ఉపన్యాసాలు

హైదరాబాద్, డిసెంబరు 15

"మహాకవి పోతన, పోతన కవితా వైభవాల పాత్ర చిత్రణము" కవితలపై రేపటి 16, 17, 18 తేదీలలో త్రిరోజుల నాయంత్రం శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి (కరుణశ్రీ) మూడు ఉపన్యాసాలు చేయనున్నారు.

ఆంధ్ర సారస్వత పరిషత్‌వారు నిర్వహిస్తున్న ఈ ఉపన్యాసాల సభకు శ్రీ కేశవపంతుల నరసింహశాస్త్రి అధ్యక్షత వహిస్తారు.

కుటుంబనియంత్రణ ఉద్యమానికి తోడ్పాటు

హైదరాబాద్, డిసెంబరు 16

రాష్ట్రంలో చేపట్టిన కుటుంబనియంత్రణ ఉద్యమానికి ఎటువంటి మినహాయింపులు లేని తోడ్పాటు యివ్వాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర సమితి సమావేశం తీర్మానించినట్లు అధ్యక్షులు శ్రీ ఎ. శ్యామసుందరరావు తెలిపారు. అనారోగ్యస్థులు చేయించుకునేలా ప్రజలను ఉత్సాహపరచడం ద్వారా యీ ఉద్యమంలో భాగస్వాములు కావాలని సమితి అధ్యాపకులందరికీ విజ్ఞప్తి చేసినదని ఆయన చెప్పారు.

అయితే కొంతమంది రెవిన్యూ, పోలీస్ అధికారులు అధ్యాపకులను వార్షిక యింక్రిమెంటులు నిలుపుచేయడం, ట్రాన్స్‌ఫరులు చేయడంలాంటి నిర్బంధ చర్యలవల్ల శ్రీ శ్యామసుందర్ విచారం వ్యక్తంచేశారు.

ఫిలింపరిశ్రమలో తక్కువ ఆదాయ వర్గాల పరిస్థితి మెరుగుదలకు బిల్లు

శ్రీ పద్మా వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 14

ఫిలిం పరిశ్రమలో తక్కువ ఆదాయాల వారి పని పరిస్థితుల మెరుగుదలకు వచ్చే వార్షమెంటు సమావేశంలో బిల్లు ప్రవేశపెడతామని సమాచార ప్రసార శాఖ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్ల నేడిక్కడ చెప్పారు.

దీని వలన వారి పని గంటలు, సెలవు నిబంధనలు, పైడ్రా సౌకర్యాలు, వృద్ధాప్య సహాయం సార్వజనీనంగా ఒకే విధంగా రూపొందగలవని ఆయన చెప్పారు.

ఈ విషయాన్ని సమగ్ర చట్టాన్ని ప్రభుత్వం రూపొందించాలని "స్టార్‌స్టాల్" వారపత్రిక కన్నిన ఇంటర్వ్యూలో శ్రీ శుక్ల చెప్పారు.

పూనా ఫిలిం, టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్‌లో డబ్బింగ్, పోస్ట్ ప్రొడక్షన్ సౌకర్యం త్వరలో కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఫిలిం పరిశ్రమ, అలాగే రాష్ట్ర అభివృద్ధి కార్పొరేషన్‌లు ఇలాంటి సౌకర్యాలు అందించేందుకు ముందుకు రావాలని అన్నారు.

యుగోస్లావియాలో పూర్తి ఇన్‌స్టిట్యూట్‌లో బోధన కార్యక్రమాన్ని పరిశీలించే అవకాశం రూపొందించుకున్నారు.

భారతీయ చిత్రాలు అడెక్లో బూటింగ్ నిమిత్తం తెస్తే, అలాంటి బూటింగ్‌ను నామాలుగా సడుకుతామని శుక్ల చెప్పారు.

ఎగుమతి అయ్యే ఉత్తమమైన ఇండియన్ సినిమా మరి చేశం చిత్రాలు బూటింగ్‌కు రావలసి అన్ని రకాల ప్రత్యేక సౌకర్యాలు, స్థానిక రంగులు మారాలకూడాల సమస్యలని అన్నారు.

ఇటీవలికాలంలో నిలింపరిశ్రమప్రభుత్వ అదేశాలను పూర్తిగా సమర్థించి అమలు జరిపిందన్నారు.

ప్రజలకు నాణ్యమైనవి చౌకధరలకు లభించేందుకు పోటీతత్వంగా చిత్రాల నిర్మాణం సమర్థవంతంగా సాగుతుందని ఆయన చెప్పారు.

కళాత్మకంగా సామాజిక సందేశాలను ప్రజలకు అందచెయ్యడంలో చిత్ర పరిశ్రమ ఏ పాత్రను పోషించ వలసిందనే విషయంపై జూన్ నెలలో జరిగిన సమావేశంలో విల్లు ప్రవేశపెడతామని సమాచార ప్రసార శాఖ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్ల నేడిక్కడ చెప్పారు.

దీని వలన వారి పని గంటలు, సెలవు నిబంధనలు, పైడ్రా సౌకర్యాలు, వృద్ధాప్య సహాయం సార్వజనీనంగా ఒకే విధంగా రూపొందగలవని ఆయన చెప్పారు.

ఈ విషయాన్ని సమగ్ర చట్టాన్ని ప్రభుత్వం రూపొందించాలని "స్టార్‌స్టాల్" వారపత్రిక కన్నిన ఇంటర్వ్యూలో శ్రీ శుక్ల చెప్పారు.

పూనా ఫిలిం, టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్‌లో డబ్బింగ్, పోస్ట్ ప్రొడక్షన్ సౌకర్యం త్వరలో కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఫిలిం పరిశ్రమ, అలాగే రాష్ట్ర అభివృద్ధి కార్పొరేషన్‌లు ఇలాంటి సౌకర్యాలు అందించేందుకు ముందుకు రావాలని అన్నారు.

యుగోస్లావియాలో పూర్తి ఇన్‌స్టిట్యూట్‌లో బోధన కార్యక్రమాన్ని పరిశీలించే అవకాశం రూపొందించుకున్నారు.

భారతీయ చిత్రాలు అడెక్లో బూటింగ్ నిమిత్తం తెస్తే, అలాంటి బూటింగ్‌ను నామాలుగా సడుకుతామని శుక్ల చెప్పారు.

ఎగుమతి అయ్యే ఉత్తమమైన ఇండియన్ సినిమా మరి చేశం చిత్రాలు బూటింగ్‌కు రావలసి అన్ని రకాల ప్రత్యేక సౌకర్యాలు, స్థానిక రంగులు మారాలకూడాల సమస్యలని అన్నారు.

ఇటీవలికాలంలో నిలింపరిశ్రమప్రభుత్వ అదేశాలను పూర్తిగా సమర్థించి అమలు జరిపిందన్నారు.

ప్రజలకు నాణ్యమైనవి చౌకధరలకు లభించేందుకు పోటీతత్వంగా చిత్రాల నిర్మాణం సమర్థవంతంగా సాగుతుందని ఆయన చెప్పారు.

ఒంగోలులో ధరలు పెరుగుదల

ఒంగోలు, డిసెంబరు 15

ఒంగోలులో అహార పదార్థాల ధరలు ఇటీవల రాష్ట్రంలో పెరిగాయి.

ఈ సంవత్సరం డిసెంబర్‌లో వున్న ధరలను గత సంవత్సరం యిదే కాలంలో వున్న ధరలతో పోల్చి యీ క్రింద నిస్తున్నాం.

వస్తువులు	పరిమాణం	1975 డిసెంబరు రూ. పై.	1976 డిసెంబరు రూ. పై.	పెరిగిన మొత్తం రూ. పై.
1. మిలకోలుపుల నియ్యం	74 (3కోలు)	134.00	175.00	41.00
2. అప్పుడప్పు	74 ,,	110.00	145.00	35 00
3. పి. ఓలు	74 ,,	115.00	140.00	30.00
4. మసూరు	74 ,,	118 00	160.00	42.00
5. నూకలు (మొరకోలు)	74 ,,	100.00	130 00	30.00
6. మసూరు నూకలు	74 ,,	90.00	120.00	30.00
7. బొన్నలు	100 ,,	100.00	135.00	35.00
8. పజ్జలు	100 ,,	90.00	120.00	25.00
9. మినుపప్పు	90 ,,	140.00	234.00	94.00
10. కందిపప్పు	100 ,,	140.00	247.00	107.00
11 పెసలు	100 ,,	130 00	190.00	60 00
12. మిరపకాయలు	11 ,,	40.00	60.00	20 00
13 చింతపండు	10 ,,	25.00	47.00	22 00
14. కొబ్బరినూనె	10 ,,	145.00	245.00	100.00
15. నూనె	10 ,,	35.00	73.00	38.00



న్యూజిలాండ్ వెళ్ళిన భారత మహిళా క్రికెట్ టీము ప్రధాన మంత్రిని కలుసుకొన్న చిత్రం.

మావో మరణానికిముందురూపొందించిన నియంతృత్వ పాలనలో చైనా

పీపుల్స్ డైలీ వెల్లడి

బీజింగ్, డిసెంబరు 16

చైర్మన్ మావో సేటుంగ్ మరణానికి ముందు ఆ దేశానికి చైనా నాయకులు లాంటికల్స్ మరా పాలన క్రింద వుండేందని పెకింగ్ పీపుల్స్‌డైలీ నిన్న వెల్లడించింది.

అ నలుగురు వారిని "ఫోనిక్సు నియంతృత్వంగా" పీపుల్స్ డైలీలో రాసిన వ్యాసంలో పేర్కొన్నారు.

వారు పోలీసు చేతిలో కీలుబొమ్మలు తగుంబెట్టే అధికారం యివ్వడం జరగ్గా సామాన్యమానవునికి లాంఛనాలు వెలగించుకునే అధికారం కూడా లేకుండా చేయబడిందని ఆ వ్యాసం స్పష్టీకరించింది

1973 జులై, 1976 ఆగస్టుమధ్య మూడు సార్లు మావోకు ఈ పరిస్థితిని ప్రాత పూర్వకంగా తెలియచేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న దుష్టచతుష్టయం మావోకు ఈ విషయం నివేదించిన మావోతోను అరెస్టు చేయబడినందుగా హక్కుం వారిదేనని ఆ వ్యాసం తెలిపింది.

సలుగురు దుష్టచతుష్టయానికి వ్యతిరేకంగా చైనా విప్లవకారులు తీవ్రతరంవాయు పోరాటాన్ని కార్యరూక నిదర్శనానికి మావోతోటో అమర్చ మావోకు రాసిన లేఖలో దుర్జనుని ఆ వ్యాసం వివరించింది. మావోతోటో మావోకేరాక చైనా కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీకి కూడా చదువుతూ చేస్తుంది లేఖలు రాశానని ఆ వ్యాసంలో తెలిపారు.

రాడికల్స్‌ను అధికారంలోనుంచి తొలగించగానే పార్టీ నూతన నిర్మాణ పూర్తి మావోతోటో విడుదలకు ఉత్తర్వులు జారీ చేశారు.

శ్రీనివాసాచారి అప్పీలు కొట్టివేత

హైదరాబాద్, డిసెంబరు 15

బి. ఎ. ఎస్, అధికారి శ్రీ వి. శ్రీనివాసాచారి పెట్టుకొన్న అప్పీలును ట్రిబ్యూనల్ నిరాకరించడం జరిగ్గా సామాన్యమానవునికి లాంఛనాలు వెలగించుకునే అధికారం కూడా లేకుండా చేయబడినదని ఆ వ్యాసం స్పష్టీకరించింది

1973 జులై, 1976 ఆగస్టుమధ్య మూడు సార్లు మావోకు ఈ పరిస్థితిని ప్రాత పూర్వకంగా తెలియచేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న దుష్టచతుష్టయం మావోకు ఈ విషయం నివేదించిన మావోతోను అరెస్టు చేయబడినందుగా హక్కుం వారిదేనని ఆ వ్యాసం తెలిపింది.

సలుగురు దుష్టచతుష్టయానికి వ్యతిరేకంగా చైనా విప్లవకారులు తీవ్రతరంవాయు పోరాటాన్ని కార్యరూక నిదర్శనానికి మావోతోటో అమర్చ మావోకు రాసిన లేఖలో దుర్జనుని ఆ వ్యాసం వివరించింది. మావోతోటో మావోకేరాక చైనా కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీకి కూడా చదువుతూ చేస్తుంది లేఖలు రాశానని ఆ వ్యాసంలో తెలిపారు.

రాడికల్స్‌ను అధికారంలోనుంచి తొలగించగానే పార్టీ నూతన నిర్మాణ పూర్తి మావోతోటో విడుదలకు ఉత్తర్వులు జారీ చేశారు.

హెల్మెట్లు ధరింపుకై విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 16

బహిరంగ ప్రదేశాలలో మోటారు సైకిల్, స్కూటర్లను నడిపేటప్పుడు ప్రతి హెల్మెట్ ధరించడంతో నడపవలసిందని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వు జారీ చేసింది. నిర్ణయం మరవకి చెంది, ఆలస్యం ఫలించే వ్యక్తులకు ఈ ఉత్తర్వు వర్తించదు.

ఈ ఉత్తర్వు జనవరి 1 నుంచి అమలులోకి వస్తుంది.

అందువల్ల అన్ని మోటారు వాహనాలు స్కూటర్ల డ్రైవర్లు జనవరి 1నుంచి ప్రతి హెల్మెట్లు ధరించాలని కోరడం జరుగుతోంది ఈ ఉత్తర్వును ఉల్లంఘించేవారిని ప్రాసిక్యూట్ చేయడం జరుగుతుంది.

శ్రీ రాజన్ సర్వీసులు కేంద్రానికి అప్పగింత

హైదరాబాదు, డిసెంబరు 16

కడపటోపోడుమావరం టెండెంట్ శ్రీ కె. రాజన్ సర్వీసులను రెండు సంవత్సరాల పాటు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి అప్పగించింది.

దక్షిణ సుందరం కేంద్ర పరిశ్రమల భద్రతా దళం అసిస్టెంట్ కమాండెంట్ ఆఫ్ స్టర్ జనరల్‌గా ఆయన నియమింపబడినట్లు తెలుస్తున్నది.

వియత్నాం వర్కర్స్ పార్టీకి జేజేలు

హనోయి, డిసెంబరు 16

వియత్నాం వర్కర్స్ పార్టీకి సోవియట్ కమ్యూనిస్టు పార్టీ జేజే అన్నదంది.

వియత్నాం ప్రజల విజయానికి ఏకైక కారణం వర్కర్స్‌పార్టీ ఆ దేశంలోనిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగాదూరదృష్టిగలిగిన సిద్

రేడియో

శనివారం - డిసెంబరు 18
శక 1898 మార్గశీర్ష 27

హైదరాబాద్—ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం, మంగళ ధ్వని; కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 సుబాషితాలు; 6.45 పాలం పనులు; 6.55 సర్దాండజిల్లా సమాచారలేఖ, 7.00 వ్యాఖ్య, 7.15 జానపద గేయాలు. 7.30 చిత్రసీమ. 8.30 మారెళ్ళ కేశవరావు: వయొలిన్, 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

12.00 ప్రాథమికపాఠశాలలకు: 12.40 కార్మికుల కార్యక్రమం; 1.00 చిత్రసీమ, 1.20 పాడి - పంట; 1.30 మారెళ్ళ కేశవరావు: వయొలిన్, 2.10 లలిత సంగీతం 2.30 బాలానందం, 3.00 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.15 కర్నాటక సంగీతం 5.30 నికంతరీ పాఠశాలాపాధ్యాయులకు 5.45 పాట, 6.05 స్థానిక ప్రకటనలు, 6.10 వత్సరాభం: 6.25 గ్రామసీమలు, 6.40 మాటా - మంతీ, 7.00 ధరలు, వాతావరణం: 7.15 ఇల్లు-వాకిలి, 7.45 వార్తా వాహిని, 8.00 రూపకం. 8.30 ప్రసంగం 8.45 కర్నాటక సంగీత రూపకం నుండి పాటలు, 9.30 వి. దొరైస్వామి అయ్యంగార్: వీణ, 10.15 మదురై ఎస్. సోమసుందరం: గానం 12.00 ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం, శుభోదయం, 6.00 ప్రసార విశేషాలు, 6.05 దేశభక్తి గేయం: 6.10 భక్తిరంజని: 6.40 సూక్తి ముక్తావళి: 6.45 పొలంపనులు 6.55 జిల్లా సమాచార లేఖ, 7.15 జానపద గేయాలు, 7.30 నూతన సోపానాలు 7.40 పొన్నా-పొగడ, 7.45 రంగస్థలి, 8.30 పాలపిల్లి, 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 చిత్రతరంగిణి, 12.00 ప్రాథమిక పాఠశాలలకు: 12.40 కార్మికులకార్యక్రమం; 1.00 చిత్రతరంగిణి: 1.20వసిడి పంటలు: 1.30 కర్నాటక, 2.10 కితరుమలాచార్యులు: వీణ: 3.00 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.15 యువవాణి, 5.30 నికంతరీ పాఠశాలాపాధ్యాయులకు 5.45 లలిత సంగీతం: 6.00 ఇరవై ఏళ్ళనాటి మాట 6.30 యువవాణి: 7.15 పంటసీమలు. 7.45 వార్తావాహిని. 8.00 పురాణ కాలక్షేపం, 8.15 ఉభయ తుకారాంలు, 8.30 లలిత సంగీతం, 9.15 నౌనౌ. 9.30 వి. దొరైస్వామి అయ్యంగార్: వీణ, 10.45 మదురై ఎస్. సోమసుందరం: గానం 12.00 ప్రసార సమాప్తి,

బిచ్చగాళ్ళ పునరావాసానికి సమగ్ర పథకం : కేరళ ప్రభుత్వంచే

తిరువనంతపురం, డిసెంబరు 15

రాష్ట్రంలోని బిచ్చగాళ్ళ పునరావాసానికి గాను కేరళ ప్రభుత్వం సమగ్ర పథకాన్ని రూపొందిస్తున్నది.

నిన్న ఇక్కడ సమావేశమైన రాష్ట్ర సామాజిక సంక్షేమ సమన్వయ కమిటీకి ఈ విషయం తెలియ చేయబడింది.

సమావేశానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ కుట్టి అధ్యక్షత వహించారు.

ఈపథకం క్రింద ప్రస్తుతం బిచ్చగాళ్ళను కస్టడీలోకి తీసుకొనేందుకు సంబంధించిన నిబంధనలను సవరిస్తారు. బిచ్చగాళ్ళలో దేహదారుఢ్యంగల వారికి ఉపాధి కల్పిస్తారు.

కుటుంబ తగాదాలను పరిష్కరించటానికి "ఫామిలీ కోర్టు"లనుఏర్పాటుచేయాలని సమావేశంలో ఒక సూచన చేయబడింది.

ఐ. టి. ఐ. కి రు.2కోట్ల కాంట్రాక్టు

ఒహాన్ సుండి

న్యూఢిల్లీ, డిసెంబరు 15.

ఒహాన్‌సు మూడువేల టెస్ట్ టెలిఫోన్ ఎక్స్ఛేంజీ పరికరాలు సర్వీసును సరఫరా చేయటానికి సంబంధించిన ఒప్పందంపై భారత టెలిఫోన్ పరిశ్రమ, ఒహాన్ టెలి కమ్యూనికేషన్ససంస్థ మధ్య, కాంట్రాక్టు పనిని రింది కాంట్రాక్టులివలమొత్తముగా 2కోట్ల. కాంట్రాక్టుపై భారతటెలిఫోన్ పరిశ్రమ అధ్యక్షులు శ్రీ ఐ. సుబ్రహ్మణ్యంతంలాలు చేసినట్టు ముస్కాట్ నుండి యిక్కడికి నేడు అందిన సమాచారంవల్ల తెలుస్తోంది.

విదేశాలనుండి ఐ. టి ఐ కి అప్పించిన కాంట్రాక్టు అన్నింటిలో యిది పెద్దదని తెలుస్తున్నది. మరికొన్ని టెలిఫోన్ ఎక్స్ఛేంజీల సరఫరాకు త్వరలో ఒప్పందం జరగవచ్చునని యీ వార్త తెలియచేస్తున్నది.

కడపజిల్లా అరసం మహాసభలు

కడప, డిసెంబరు 15

కడపజిల్లా అభ్యుదయరచయితల సంఘం నిర్వహించ మహాసభలు ఈనెల 18, 19వ తేదీలలో బారికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతాయి.

ముగ్గురు పిల్లలకు పైగా వుంటే ఉద్యోగానికి అనర్హులు

హామ్బూ, డిసెంబరు 15

ముగ్గురు అంతకన్నా పైన పిల్లలు కలిగివుండి సంతాన నిరోధక శస్త్ర చికిత్ప చేసికొనక పోతే ప్రభుత్వ ఉద్యోగానికిగాని, పోటీ పరీక్షలకుగాని, ఇంటర్వ్యూకుగాని దీపార్ ప్రభుత్వం అనుమతించదు.

ఈ విషయానికి సంబంధించి ప్రభుత్వ ఉద్యోగుల నడవడికి నిబంధనల్లో ఈ అంశాన్ని చేర్చినట్లు గత రాత్రి ఇక్కడ విడుదల చేసిన ప్రభుత్వ ప్రకటన తెలుపుతోంది.

ఇప్పటినుండి మూడు మా సాలలోపు ప్రభుత్వ ఉద్యోగులంతా తమకు ఎంత మంది పిల్లలు పున్నదీ తెలియజెయ్యాలని ఆ ప్రకటన తెలిపింది.

ముగ్గురికిపైగా పిల్లలున్న ప్రభుత్వ ఉద్యోగులు కుటుంబ నియంత్రణ అపరేషన్లు చేయించుకో నట్లయితే ఈ క్రింద తెలియజేసిన సౌకర్యాలు వారికి నిలుపు చేస్తారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో, డిస్పెన్సరీలలోనూ ఉచిత వైద్య సౌకర్యం, ప్రభుత్వ సహకార సొసైటీలద్వారా వస్తువులసరఫరా, ప్రభుత్వం కేటాయించేగృహాలు, యూనిటం ధనలను అనుసరించిన తర్వాత డి. ఎ. అనుమతించబడుతుంది. షెడ్యూల్లు కులాలకుంటారు.

లేకు ఉపగ్రహ కమ్యూనికేషన్

శ్రీనగర్, డిసెంబరు 15

సరిహద్దుజిల్లా లడాక్‌లో ప్రవేశపెట్టిన పల్లం చేసు ఉపగ్రహ కమ్యూనికేషన్ ద్వారా ఢిల్లీలో సంబంధాలున్నాయి.

పక్షే రెండేళ్ళలో ప్రారంభమయ్యే ఈ కమ్యూనికేషన్ వల్ల ఈ సరిహద్దు ప్రాంతమంతటికీ దేశానికి స్థిరమైన సంబంధాలేర్పడతాయని జమ్మూ-కాశ్మీర్ టెలికమ్యూనికేషన్ సర్కిల్ ప్రతినిధి నెడిక్కడ చెప్పారు.

1978-79 ముగిసే నాటికి ఢిల్లీ దూరదర్శన్‌లో శ్రీనగర్ దూరదర్శన్‌ను సంధానించేందుకు శ్రీనగర్- జలంధర్‌ల మధ్య బ్రాడ్ బాండు మైక్రోవేవ్ వ్యవస్థ ఏర్పరుస్తారు.

శ్రీనగర్- ఢిల్లీల మధ్య మరిన్ని సబ్ సైక్రిబర్ ట్రంక్ డయలింగ్‌మార్గాలకు అవకాశం కల్పించే ఈపథకంపై పనిప్రారంభ మయిందన్నారు.

జమ్మూ-కాశ్మీర్‌లో జిల్లా కేంద్రాలన్నిటినీ జమ్మూ, శ్రీ నగర్‌లలో టెలికమ్యూనికేషన్ సంబంధాలేర్పరచేందుకు తమ శాఖ పథకం రూపొందించిందన్నారు.

జమ్మూ- శ్రీ నగర్‌ల మధ్య "నోడిలే ట్రంక్ సర్వీస్" కల్పించి సరిపాము పరిశీనలో ఉంచని చెప్పారు.

టీ ఎగుమతుల పెరుగుదల

న్యూఢిల్లీ, డిసెంబరు 15

ప్రస్తుత ఆర్థికసంవత్సరంలోని మొదటి ఎడు నెలలలో (1976 ఏప్రిల్ - అక్టోబర్) భారత టీ ఎగుమతులు రు. 139 కోట్ల 43 లక్షలకు పెరిగాయి.

గత సంవత్సరం యిదే కాలంలో టీ ఎగుమతులు రు. 135 కోట్ల 25 లక్షలు మాత్రమే.

ఈ కాలంలో దేశంలో మొత్తం టీ పుత్పత్తి 44 కోట్ల 85 లక్షల కిలోలుందని ఒక అధికార ప్రకటన తెలిపింది. గత సంవత్సరం యిదే కాలంలో మొత్తం టీ పుత్పత్తి 42 కోట్ల కిలోలు మాత్రమే నని ఆ ప్రకటన తెలిపింది.

టీ ప్లాంటేషన్లు, ఇన్‌స్టెంట్ టీ ఎగుమతులు వల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి అర్థభాగంలో రు. 9.86 కోట్ల ఆదాయం వచ్చిందని, గత సంవత్సరం యిదే కాలంలో యీ ఎగుమతులవల్ల ఆదాయం రు. 7.35 కోట్లు మాత్రమేనని అధికార ప్రకటన తెలిపింది.

పెద్దాపురం పంచాయతీ సమితి

టెండరు నోటీసు

ఈ క్రింద పూపబడిన ట్రీస్టెడ్ స్టీలు పూచలు (చుట్టబడినటువంటి) సరఫరా చేయుటకు సీలుచేయబడిన టెండర్లు తేది 28-12-1976/ సాయంత్రం 4 గంటలవరకు కోరబడుతున్నవి. సదరు పూచలు బి ఎస్.టి. చే సర్టిఫై చేయబడినవై సదరు సర్టిఫికెట్టు సరఫరా చేయునప్పుడు పొందవచ్చును.

1.	20 యం. యం. మరియు లేక 20 యం. యం.	28 మెట్రిక్ టన్నులు	36 అడుగుల పొడవు
2.	16 యం. యం. మరియు లేక 12 యం. యం.	6 మెట్రిక్ టన్నులు	36 అడుగుల పొడవు
3.	12 యం. యం. మరియు లేక 10 యం. యం.	6 మెట్రిక్ టన్నులు	36 అడుగుల పొడవు

సదరు సరుకు పెద్దాపురమునకు 12 కిలో మీటర్ల దూరమునగల తామరాడ గ్రామములోని సమితి గోడౌను వద్దకు చేర్చవలెను. టెండరులు అదేరోజున అనగా 28-12-76 సాయంత్రం 4-15 గంటలకు మండల వికాసాధికారి వారిచేగాని, వారిచే అనుమతి పొందిన వారిచేకాని తెరువబడును.

సదరు టెండరుకు రు. 250.00 క్రాసు చేయబడిన డిమాండు డ్రాఫ్టు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పెద్దాపురం పై మండల వికాసాధికారివారి పేరన తీసుకొని జతపర్చవలెను. సదరు టెండరులు అంగీకరించుట, ఏ విధమయిన కారణము తెలపకుండ నిరాకరించుటకును పెద్దాపురం పంచాయితీ సమితి మండల వికాసాధికారి వారిపూర్తి అధికారము కలిగి యున్నారు.

(సం.) కె. రాధాకృష్ణమూర్తి,
మండల వికాసాధికారి,
పెద్దాపురం.
తి: 14-12-1976.

మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 16

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 15-12-76 నాటి లోకధరలు (క్వింటాలునకు పంచి బర్చులు, నమ్మలు మినహా)

ధాన్యం		
	సుమారు	అమ్మకపు
విజయవాడ	120.00	110.87
బియ్యం		
విజయవాడ	210.00	190.00
అపరాలు		
	కందులు	మినుములు
విజయవాడ	155.00	250.00
రాజమండ్రి	175.00	250.00
గుంటూరు	165.00	290.00
	పెసలు	శనగలు
విజయవాడ	157.00	150.00
రాజమండ్రి	160.00	—
గుంటూరు	155.00	145.00
వేరుశనగ		
	పప్పు	నూనె
విజయవాడ	—	790.00
నంద్యాల	316.25	710.00
ధనియాలు		
విజయవాడ	పాతవి	1070.00
	కొత్తవి	875.00
పసుపు		
	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	—	—
కడప	340.00	350.00
మిర్చి		
	1వ రకం	2వ రకం
గుంటూరు	600.00	475.00
బెల్లం		
	1వ రకం	2వ రకం
అనకాపల్లి	—	—
తాడేపల్లిగూడెం	183.90	168.00
చింతపండు		
	1వ రకం	2వ రకం
విజయవాడ	485.00	415.00
కొబ్బరికాయలు		
	(1000) కొత్తవి	పాతవి
విజయవాడ	960.00	1000.00
పాలకొల్లు	750.00	900.00
బంగారం-వెండి		
బంగారం స్టాండర్డు 10 గ్రాములకు		557.00
వెండి స్టాండర్డు (కేజీ)		1198.00



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్, అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : వి. రామారావు, ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 520004. R. No. 1138/57